జూన్ - 2026

# హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక


## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | కె.ఇ. రాజేంద్ర | 02 |
| జప్పత్పనేహు | కొడవటికంటి | 03 |
| నా చిత్తానుసారుడు | కొడవటికంటి | 05 |
| వినండహో... | కె.ఇ. రాజేంద్ర | 07 |
| సృష్టికర్త | హన్నాకృప డెస్క్ | 09 |
| రక్షించిన వెలుగు | సాక్ష్యము | 10 |
| తెలివిలేదు, యోచింపరు | హన్నాకృప డెస్క్ | 12 |
| బైబిల్ ప్రాముఖ్యత | హన్నాకృప డెస్క్ | 13 |
| మదర్ తెరీసా | వై. ప్రసాద్‌రావు | 15 |
| తల్లిదండ్రులారా! | కె.ఇ. రాజేంద్ర | 17 |
| మేము భయపడము | డా॥ సుష్మ, నెల్లూరు | 19 |
| నా కుటుంబము | స్త్రీల కొరకు | 20 |
| నిజమైన ప్రేమ | చిన్నపిల్లల పేజి | 22 |
| బైబిల్ పదవినోదం-18 | | 24 |



**సంపాదకులు :**

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర**
B.A.,B.L.,



**చందా వివరాలు :**

**సంవత్సర చందా రూ. 350/-**

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-



**చిరునామా :**

ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ నెం. 51 , క్లౌపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

సెల్ : 9440217726



**బ్యాంకు అకౌంటు వివరాలు :**

A/c Name: **K. Emmanial Rajendra**

A/c No.: **10957294340**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890



# HANNA KRUPA

**Christian Devotional Monthly Magazine**

**సంపుటి : 23** **సంచిక : 06**

THE INTERNATIONAL CHURCH OF ... INDIA 1958

**ప్రభువగు యెహోవాయే నాకు బలము**

| సీరియల్ నంబరు | |
|---|---|

సంపాదకీయం....

# ధనాపేక్షలేనివారై ఉండండి

హన్నాకృప పాఠకులకు ప్రభువు నామమున వందనములు.

“ధనాపేక్షలేనివారై మీకు కలిగిన వాటితో తృప్తిపొంది యుండుడి” (హెబ్రీ 13:5). ఆకలి అయినప్పుడు కడుపు నిండా తృప్తిగా భోజనము చేస్తారు, దాహమైనప్పుడు కూడా దప్పిక తీరే వరకు నీరు తాగుతారు. ఇంకా అనేక విషయాల్లో మనుష్యులు తృప్తి పొందుతున్నారు. కానీ కేవలం ధనము విషయములో మాత్రము మనిషి బ్రతికినంత కాలము తృప్తి లేకుండానే బ్రతుకుతున్నారు. *“అతని కన్ను ఐశ్వర్యము చేత తృప్తి పొందదు” (ప్రసంగి 4:8).* ఎన్ని వందల కోట్ల రూపాయలు సంపాదించినా మనిషికి తృప్తి కలగటం లేదు. ధనవంతులు తమ సంపాదనంతా బ్యాంకులలో కూర్చుకోడానికే తమ జీవితాన్ని వెచ్చిస్తున్నారు. *“నా ప్రాణమా, అనేక సంవత్సరములకు, విస్తారమైన ఆస్తి నీకు సమకూర్చబడియున్నది; సుఖించుము, తినుము, త్రాగుము, సంతోషించుమని చెప్పుకొందుననుకొనెను”* అని లూకా 12:20లో ధనవంతుడు తన ప్రాణముతో చెప్పుకొనినట్లు ప్రతిఒక్కరూ తమ ఆస్తిని బ్యాంకులలో కూర్చుకుంటున్నారు. కలిగిన వాటితో తృప్తి పొంది యుండుడి అనే మాట ప్రతి ఒక్కరికి చెప్పబడింది. జీవితాంతం బ్రతకటానికి సరిపోయినంత ధనము ఉంటే తృప్తిగా ఉండొచ్చు. మరి ఏ రోజుకారోజు సంపాదించుకొని తినే వారికి ఏమి ఉన్నాయని కలిగిన వాటితో తృప్తిగా ఉండా లని చెప్పబడింది. మనుష్యులెవరైనా ధనవంతులైనా, పేదవారైనా వ్యాపారం చేసో, ఉద్యోగం చేసో, కూలిపని చేసుకొనో ధనము సంపాదించుకోనే స్థితిలో ఉన్నాడంటే అది కేవలం దేవుడిచ్చిన ఆరోగ్యంతోనే. అనారోగ్యంతో ఉంటే ఏ పని చెయ్యలేరు. అంటే ధనము సంపాదించుకొనేంత ఆరోగ్యం కలిగి ఉన్నారంటే అది దేవుడు ఇవ్వడం వల్లనే కదా! ఈ లోకంలో ప్రతిఒక్కరికీ ఏ బేధము లేకుండా దేవుడు దయచేస్తేనే ఆరోగ్యం కలిగి ఉంటున్నారు. అయితే మనుష్యులు దేవుడిచ్చిన ఆరోగ్యంతో తృప్తి కలిగి ఉండటం లేదు. దేవుడు తనకు ఇచ్చిన ఆరోగ్యం, తెలివితేటలు, సంతోష సమాధానాలకు మించి తనకు తాను ఇంకేదో సంపాదించుకోవాలని చూస్తుంటాడు. ఆదాము హవ్వలు దేవుడు తమకు తినడానికి ఎన్నో పండ్లు ఇచ్చినా, వాటితో తృప్తిపొందక, దేవదూతల్లా వెలిగిపోవాలని దేవుడు తినవద్దని చెప్పిన పండు తిని పతనమయ్యారు. తృప్తిలేని జీవితాలలో సంతోషం ఉండదు. దేవుడిచ్చిన ఆరోగ్యంతో తృప్తి చెందక ధనాపేక్ష కలిగి ఉండటం వలన దేవుడిచ్చిన ఆరోగ్యాన్ని ఆయన తీసేసుకొని రోగాలు దయచేస్తున్నాడు. గుడిసెలో జీవించేవాడు శ్లాబు వేసిన ఒక పక్కా ఇల్లు, పక్కా ఇంట్లో వుండే వాడు ఇంకా ఎక్కువ గదులు వుండే మేడలో, రెండంతస్తులు ఉన్నవాడు నాలుగంతస్తుల మేడలోనో ఉండాలని కోరుకుంటాడు. ఇంకా ఇంటికి సంబంధించిన వస్తువులు, కార్లు, స్థలాలు, పొలాలు, బంగారం, డబ్బు ఎంత ఎక్కువగా సంపాదిస్తే తన స్థాయి అంత పెరుగుతుంది. కాబట్టి వీటి సంపాదనే ధ్యేయంగా మనిషి జీవితం వుంటుంది. చనిపోయే వరకు కూడా సంపాదిస్తూనే ఉంటాడు. తృప్తిలేని జీవితంలో సంతోష సమాధానాలు ఉండవు. *“ద్రవ్యము నపేక్షించువాడు ద్రవ్యముచేత తృప్తినొందడు, ధనసమృద్ధి నపేక్షించువాడు దానిచేత తృప్తినొందడు; ఇదియు వ్యర్థమే” (ప్రసంగి 5:10).* ధన సంపాదన వలన మనిషికి తృప్తి కలుగదు. ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము కాబట్టి, ధనాపేక్షలేనివారమై దేవుడిచ్చిన ఆరోగ్యంతో తృప్తి కలిగి ఉందాము. నిన్ను ఎన్నడును విడువను ఎడబాయనని చెప్పిన దేవుని సంరక్షణలో సురక్షితంగా జీవిద్దాం.

**-కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర, ఎడిటర్**

**K. Emmanial Rajendra, SBI Main Branch, Ongole**
**A/c No. 1095729434O**

సీరియల్



# జప్నత్పనేహు

**(యోసేపు జీవిత చరిత్ర)**

– కొడవటికంటి

ఇంతకుముందు విదేశస్థులు ధాన్యం కొనటానికి ఐగుప్తు వస్తే వారు ఖచ్చితంగా జప్నత్పనేహు యొక్క దర్శనం చేయ వలసి ఉండేది. కాని ఇప్పుడు ఆ చట్టానికి కాలం చెల్లింది. ఎందుకు ఆ చట్టం సవరించారో ఎవరికీ తెలియదు. జప్నత్పకు పని భారం తగ్గింది.  తన అధికార మందిరంలో వియాన్‌తో ముచ్చటిస్తున్నప్పుడు, ఖైదీగా ఉన్న హెబ్రీయుని యొక్క సహో దరులు వచ్చారని వర్తమానం వచ్చింది. వియాన్ ముఖం సంతోషంతో ఉంది. జప్నత్ప వియాన్ భుజం మీద చెయ్యి వేసినప్పుడు ఆ చెయ్యి కొద్దిగా వణికింది. తన తమ్ముడిని చూడబోయే ముందు జప్నత్ప హృదయం ఎంత వేగంగా కొట్టుకుంటుందో వియాన్‌కి అర్ధమయ్యింది.

వియాన్ ముందుగా గదిలోనికి వచ్చి, విదేశీయులకు ఏర్పాటు చేసిన విశాలమైన గదిలోని పీఠము వరకు వచ్చాడు, కాని ఎక్కలేదు. అది జప్నత్ప ఒక్కనికే. జప్నత్ప విశాలమైన ఆ పీఠము మీదకు ఠీవిగా అడుగు పెట్టగానే పదకొండు మంది హెబ్రీయులు నేలను సాష్టాంగ పడ్డారు. జప్నత్ప కళ్ళు బెన్యామీనుని చూశాయి. కాని బెన్యామీను నేలమట్టుకు తలవంచి యున్నందున ముఖం చూడలేకపోయాడు. గబగబ వెళ్ళి బెన్యామీనును ముద్దు పెట్టుకోవాలనిపించింది. కాని... అలా చెయ్య కూడదు. కాని తను ఇక్కడ ఉంటే, తనకు తెలియకుండానే ఆ పని చెయ్యవచ్చును. వియాన్ వద్దకు వెళ్ళి వచ్చాడు. అదే సమయానికి అక్షాపు లోపలికి ప్రవేశించాడు. అక్షాపును చూడగానే హమ్మయ్య అనుకున్నాడు.

"ఈ మనుష్యులను ఇంటికి తీసుకునిపోయి ఒక వేటను కోసి, వంట సిద్ధం చేయించు. మధ్యాహ్నం ఈ మనుష్యులు నాతో భోజనం చేస్తారు" అని చెప్పి వియాన్‌తో కలసి మరలా తన అధికార మందిరానికి వెళ్ళిపోయాడు యోసేపు.

ఏమీ మాట్లాడకుండా వేగంగా కొట్టుకుంటున్న గుండె నిదానించే వరకు నేలవైపు చూస్తూ ఉన్నాడు. "వియాన్!" అన్నాడు. వియాన్ దగ్గరగా వచ్చాడు. "ఆ రోజు గాజా కొండమీద నుండి హెబ్రోను కొండవైపు చూచి, పెద్దగా ఏడ్చాను గుర్తుందా?" అని అడిగాడు.

వియాన్ మౌనంగా ఉన్నాడు. జప్నత్ప తలెత్తి వియాన్‌ను చూసాడు. వియాన్ నవ్వుతున్నాడు.

యోసేపు సిగ్గుపడ్డాడు. "ఈరోజు ఇలా నువ్వు నేను కలసి ఉన్నప్పుడు వాళ్ళు రావడం యాదృశ్చికమా? దైవ సంకల్పమా?" అన్నాడు. వియాన్ నవ్వుతూనే ఉన్నాడు.

తన భోజనపు బల్లయొద్ద ఉండే తనవారు ఐగుప్తీ యులు. వారు హెబ్రీయులతో కలసి భోజనం చెయ్యరు. కనుక అక్షాపు తన సహోదరులకు, తనకు వేరుగా భోజనం ఏర్పాటు చేస్తాడని అనుకున్నట్లుగానే జరిగింది. తను ఈ లోకంలో ఎన్నో ఎత్తు పల్లాలు చూసాడు. తన హృదయం ఎంతో రాటుతేలి ఉంది. తనలోని ఉద్వేగాన్ని తన అదుపులో ఉంచుకోగలడు అని పదే పదే తనను తాను సంబాళించు కుంటూ, భోజనశాలలో ప్రవేశించాడు. రూబేను మొదలు కొని, బెన్యామీను వరకు అందరు వారి చేతులలోని కానుక లను తెచ్చి, యోసేపు ఎదురుగా నిలుచుని, కానుకలు యోసేపు పాదాల దగ్గర పెట్టి, నేలను సాగిలపడ్డారు.

"మీరు చెప్పిన ముసలివాడైన మీ తండ్రి క్షేమంగా ఉన్నాడా?" అన్న మాటకు, రూబేను నిలువబడి తలవంచు కున్నాడు. "అతడు ఇంకను బ్రతికి ఉన్నాడా?" అని అడిగాడు జప్నత్ప.

"మీరు నాతో చెప్పిన మీ తమ్ముడు ఇతడేనా?" అన్నప్పుడు, బెన్యామీను లేచి నిలుచుని, వంగి నమస్కారము చేసి, జప్నత్ప ముఖంలో కళ్ళు పెట్టి చూసాడు. జప్నత్ప కూడా బెన్యామీను వైపు కన్నులార్పకుండా చూసి, "నా

కుమారుడా! దేవుడు నిన్ను కరుణించును గాక!" అన్నాడు. అప్పుడు అతని గొంతు వణకటం అక్షాపు గమనించి, కొంచెం కలవరపడ్డాడు. కాని జప్నత్ప గబగబ లోపలి గదిలోనికి వెళ్ళి పోవటం చూచి, తృప్తిగా నిట్టూర్చాడు. సాగిలపడియున్న వారిని భోజనానికి కూర్చోమని చెప్పాడు. వారు ఎవరెవరు ఎక్కడ కూర్చోవాలో చూపించాడు. జ్యేష్ఠుని మొదలుకొని, కనిష్ఠుని వరకు, జప్నత్ప ఎదురుగా వారికి కేటాయించబడిన స్థలములనుబట్టి, యూదా, రూబేనువైపు ఆశ్చర్యంగా చూచాడు. రూబేను కూడా యూదా వైపు ఆశ్చర్యంగా చూచాడు. తన అన్నలను వదలి లోపలికి వెళ్తున్నా, హృదయంలోని ఆవేదన ఎంత అణిచి పెట్టినా, ముక్కులలో నుండి బయటకు వస్తుంది. ఇక్కడ కాదు అనుకున్నాడు. ఇంకొక గదిలోకి వెళ్ళాడు. అక్కడ కాదు అని ఇంకా లోపలికి వెళ్ళాడు. అక్కడ ఆసెనతు నిలబడి ఉంది. గబగబ ఆమె దగ్గరకు వెళ్ళి చెయ్యి పట్టుకుని, మంచం దగ్గరకు తీసుకెళ్ళి అక్కడ కూర్చోబెట్టి, తను ప్రక్కన కూర్చోని, ఒడిలో తల పెట్టి మనిషి పూర్తిగా, ప్రతి అవయవము కదలిపోయే టంతగా, ఏ అవయవమునకు అవి దూరంగా విడిచి వేయబడతాయేమో! అన్నట్లుగా కంపించిపోయాడు.

ఔను, ఈమె ఒడిలోనే ఇటువంటి సన్నివేశాలలో ఆదరించబడ్డాడు. ఆసెనతుకు తెలుసు, జప్నత్పకు నటిం చటం చేతకాదని. తలమీద ఉన్న కిరీటం మెల్లగా తీసి ప్రక్కన పెట్టి, వెంట్రుకలలో వ్రేళ్ళుపెట్టి సున్నితంగా నిమర సాగింది. జప్నత్ప రెండు నిమిషాలు అలాగే ఉన్నాడు. అతని లోని తపన కొద్దిగా తగ్గింది. తలెత్తి ఆసెనతు కళ్ళలోకి చూసాడు. నాకు తెలుసు, నేను అర్థంచేసుకున్నానన్నట్లు చూసింది. ముఖం కందగడ్డలా జేవురించింది. అది దుఃఖం కాదు. ఒకే రకమైన హృదయాలు, ఒకరినొకరు అర్థం చేసుకోగలరు. కాని ఇదీ అని చెప్పటానికి భాషలేని భావన.

ప్రక్కనే ఉన్న పన్నీటి గిన్నెలో తన పై వస్త్రపు కొన ముంచి పిండి, జప్నత్ప ముఖం అంతా తుడిచింది. అతని కళ్ళలోకి చూస్తూ, "యోసేపుగారు" అంది మృదువుగా.

"యోసేపును 'జప్నత్ప'గా మార్చిన వారికే, మరలా యోసేపుగా మార్చే శక్తి ఉంది" అన్నాడు.

"ఇంక ఎంతకాలం ఈ క్షోభ భరిస్తారు?" అంది.

"ఏమో, ఈ సన్నివేశాన్ని సృష్టించిన వానికే తెలియాలి" అంటూ లేచి అద్దం ముందు నిలబడి ప్రక్కనే ఉన్న రుమాలుతో ముఖం తుడుచుకుంటుంటే, ఆసెనతు పాత్రతో పానీయం ఇచ్చింది. అది ఒక్క గుక్కలో తీసుకొని పాత్రను ఆమెకు ఇచ్చి, అలాగే అద్దంలో నుండి ఆసెనతును చూసి గబగబ భోజనశాలలోకి వెళ్ళాడు. ప్రతిదినము తన బల్ల యొద్ద తనతో భోజనం చేసే ఐగుప్తీయుల వద్దకు వెళ్ళి, తన స్థానంలో భోజనానికి కూర్చొని, పనివారితో భోజన పదార్థ ములను తన సహోదరులకు వరుస ప్రకారం భోజనమునకు పంపించాడు. బెన్యామీనుకు మాత్రం అయిదంతలు ఎక్కువ పంపించాడు. తర్వాత వారు భోజనము చేస్తే, జప్నత్ప తన సహోదరులతో కలసి, ద్రాక్షారసము మాత్రం పానము చేసి, తన నివాసమునకు వెళ్ళిపోయాడు. **(సశేషం)**

**ఫోన్‌పే ద్వారా లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపించాలంటే క్రింది క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి**

Scan & Pay Using PhonePe App

Emmanial Rajendra

# నా చిత్తానుసారుడు

(దావీదు జీవిత చరిత్ర)

– కొడవటికంటి

మందసము పట్టణం యొక్క గవిని యొద్దకు రాగానే గవిని ద్వారము పైగా గోడమీద నిలువబడిన గాయకులు, వాయిద్యాలు వాయించే వారు ఒక్కసారిగా దిక్కులు పిక్కటిల్లే టట్లుగా "ఆయన నాశ్రయించువారు యాకోబు దేవా నీ సన్నిధిని వెదకువారు ఆశీర్వాదము నొందుదురు" అని అరిచి ఆగిపోయారు.

అప్పుడు మందసము వెంబడి వస్తున్న గాయకులు "గుమ్మములారా, మీ తలలు పైకెత్తుడి, మహిమగల రాజు ప్రవేశించునట్లు పురాతమైన తలుపులారా, మిమ్మును లేవనెత్తుకొనుడి" అని పాడారు.

అప్పుడు గుమ్మమునకు పైగా నున్నవారు బలశౌర్య ములుగల యెహోవా అన్నారు. వెంటనే సమాజమంతా

గుమ్మములారా మీ తలలు పైకెత్తుకొనుడి

పురాతనమైన తలుపులారా

మహిమగలరాజు ప్రవేశించున్నట్లు మిమ్మును లేవనెత్తి కొనుడి.

అప్పుడు దావీదు తెరవబడుచున్న తలుపుల మధ్య నాట్యమాడుచూ మందసము వైపు చూచుచూ "మహిమగల ఈ రాజు ఎవరు?" అన్నాడు.

సర్వసమాజము "సైన్యములకధిపతియగు యెహోవాయే" అన్నారు. ఆయనే ఈ మహిమగల రాజు అనే వచనము మార్చి మార్చి పాడుచూ యెరూషలేము వీధులలో సమాజమంతా నాట్యము చేస్తున్నారు. మందసము సీయోను కొండవైపుగా కదలింది.

మీకాలు ఇంటి మీదుగా మందసము కదిలేటప్పుడు మీకాలు పై అంతస్తులో కిటికి వద్ద నిలబడి ఉన్నది. దావీదు నాట్యమడుచూ ఆ కిటికి వైపు చూచాడు. మీకాలు ముఖం జేవురించుకొని వెంటనే వెనుతిరిగి లోపలికి వెళ్ళిపోయింది. మందసము ముందుకు సాగి గుడారం వద్దకు వచ్చినప్పుడు దావీదు మోకాళ్ళూని ప్రార్ధన చేసి మందసము కొరకు ఏర్పరచిన స్థలంలో దానిని ప్రతిష్ఠించాడు. అప్పుడు అక్కడ వేయబడిన ధూపార్పణ పెద్ద మేఘమువలె మోరీయా కొండలను కమ్ముకొనినది. దావీదు హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. అలానే ఏఫోదు ధరించి తన వారినందరిని దీవించుటకు బయలుదేరాడు. దావీదు తోటి ముఖ్యులైన వారిని మాత్రం తీసుకొని వెళ్ళాడు. అహీనోయము, అబీగయీలు దగ్గర నుండి మీకాలు వద్దకు వచ్చాడు.

మీకాలు నవ్వుతూ దావీదును సమీపిస్తుంటే ఆమె నవ్వులో హేళన కనిపించింది. "హీనస్థితిగల పనికత్తెలు చూచు చుండగా వ్యర్ధుడొకడు తన బట్టను విప్పి వేసినట్లుగా ఇశ్రాయేలీయులకు రాజువైన నీవు నేడు బట్టలను తీసివేసి ఎంత ఘనముగా కనబడితివి" అంది.

దావీదు ముఖం గంభీరమైంది. అందులో కోపం లేదు. కొంత జాలి, కొంత ఏహ్యాభావం కనిపించాయి. రెండు అడుగులు వెనుకకు వేసి మీకాలుకి దూరంగా వచ్చి చేయి చాచి మీకాలు వైపు చూపుడు వేలు నిలిపి "నీ తండ్రిని, అతని సంతతిని విసర్జించి ఇశ్రాయేలీయులైన తన జనుల మీద నన్ను ఏర్పరచుకొనిన యెహోవా సన్నిధిని నేనాలాగు చేసితిని" అని చుట్టు చూచి అబీషై వైపు చూస్తూ "యెహోవా సన్నిధిని నేను ఆట ఆడితిని" అని మీకాలు వైపు చూస్తూ "ఇంతకంటే మరి ఎక్కువగా తృణీకరింపబడి నా దృష్టికి నేను అల్పుడనై నీవు చెప్పిన పనికత్తెల దృష్టికి ఘనుడ నగుదునని" వెనుతిరిగి వెళ్ళిపోయాడు. మరలా తన జీవితకాలంలో మీకాలును చూడలేదు.

మీకాలుతో ఆలాగున మాట్లాడిన తరువాత అతని హృదయంలో నుండి ఏదో బంధం తెగిపోయినట్లుగా భావించాడు. మందసము వద్ద సేవ చేయుటకు అనేకులైన యాజకులను లేవీయులను పని చేయుటకు చీట్లు వేసి నియమించారు.

నెల రోజులు గడిచిపోయాయి. ఒకరోజున తూర్పుదేశ

రాయబారి దావీదు రాజు దర్శనం కొరకు వచ్చాడు. అతనిని చూడగానే దావీదు సాదరంగా ఆహ్వానించి కూర్చుండ బెట్టాడు. ఆయన పంపిన సందేశంలో రాజైనందుకు అభినందనలు మరియు తాను నగరు కట్టించదలచుకుంటే మన స్నేహానికి గుర్తుగా నగరునకు అవసరమైన అన్ని రకముల దేవదారు దూలములు పంపిస్తాని తెలిపాడు.

వెంటనే దావీదు తన భార్యలకు కావలిసిన ఇండ్లన్ని కట్టించాడు. ఈ కట్టడాలు పూర్తి అయిన తర్వాత దేవునికి మందిరం కట్టించాలనుకున్నాడు.

నాతాను ప్రవక్తను పిలిపించి “నేను దేవదారు మ్రానుతో కట్టిన నగరియందు వాసము చేయుచుండగా దేవుని మందసము గుడారంలో నిలిచియున్నది” అన్నాడు దావీదు. నాతాను ప్రవక్త చాలా సంతోషించాడు.

‘‘యెహోవా నీకు తోడుగా నున్నాడు. నీకు తోచినదంతయు నెరవేర్చుము” అని వెళ్ళిపోయాడు.

అప్పటి నుండి దావీదు మందిరం కట్టవలసిన స్థలమూ, నమూనా మొదలగు విషయాల గురించి ఆలోచించసాగాడు.

అయితే తెల్లవారిన తరువాత నాతాను ప్రవక్త వచ్చాడు. “రాత్రి దర్శనములో ప్రభువు నాతో ఈ విధంగా సెలవిచ్చాడు. నీవు పోయి నా సేవకుడైన దావీదుతో ఇట్లనుము.

యెహోవా నీకు ఆజ్ఞాపించునది ఏమనగా ‘నా నివాసమునకై యొక ఆలయము కట్టింతువా? నా నివాసమునకై ఒక ఆలయము కట్టించుట నీ చేతకాదు. ఐగుప్తులో నుండి ఇశ్రాయేలీయులను రప్పించిన నాటనుండి నేటివరకు నేను ఒక ఇంట కాని, మందిరంలో కాని నివాసము చేయక ఒకానొక గుడారములోను, ఒకానొక డేరాలోను నివాసము చేసితిని. నేను ఇశ్రాయేలీయుల మధ్య సంచరించిన కాలమంతయు మీరు నా కొరకు దేవదారు మ్రానులతో ఆలయం కట్టకుంటిరేమని నా జనులను మేపవలసిన దని నేను ఆజ్ఞాపించిన ఇశ్రాయేలీయుల న్యాయాధిపతులలో ఎవరితోనైనను నేనొక మాటయైన పలికియుంటినా? కాబట్టి నీవు నా సేవకుడగు దావీదుతో ఈలాగు చెప్పుము. సైన్యములకధిపతియగు యెహోవా నీకు సెలవిచ్చునదేమనగా –గొఱ్ఱెల వెంబడి తిరుగుచున్న నిన్ను గొఱ్ఱెల దొడ్డిలోనుండి తీసి ఇశ్రాయేలీయులగు నా జనుల మీద అధిపతిగా నియమించితిని. నీవు వెళ్ళిన చోట్లనెల్ల నీకు తోడుగా నుండి నిన్ను ద్వేషించిన వారిని నీ ముందర నిలువనియ్యక నిర్మూలము చేసితిని.

లోకములోని ఘనులకు కలిగియున్న పేరువంటి పేరు నీకు కలుగజేసియున్నాను. మరియు ఇశ్రాయేలీయులను నా జనుల మీద న్యాయధిపతులను నియమించిన తరువాత జరుగుచూ వచ్చినట్టు దుర్బుద్ధిగల జనులు ఇకను వారిని కష్టపెట్టక యుండునట్లుగా చేసి, నీ శత్రువుల మీద నీకు జయమిచ్చి నీకు నెమ్మది కలుగజేసి యున్నాను. మరియు యెహోవానగు నేను నీకు తెలియజేయునదేమనగా –నేను నీకు సంతానము కలుగజేతును. నీ జీవిత దినములు తీరి నీ పితరుల యొద్దకు నీవు చేరునప్పుడు నీ కుమారుల వలన కలుగు నీ సంతతి నా నామ ఘనత కొరకు ఒక మందిరమును కట్టించును. అతని రాజ్యసింహాసనమును నేను నిశ్చయముగా స్థిరపరచెదను. నేనతనికి తండ్రినై యుందును. అతను నాకు కుమారుడై యుండును. అతడు పాపము చేసిన యెడల నరుల దండముతోను మనుష్యులకు తగులు దెబ్బలతోను అతని శిక్షింతునుగాని నిన్ను స్థాపించుటకై నేను కొట్టివేసిన సౌలునకు నా కృప దూరమైనట్లు, అతనికి నా కృప దూరము చెయ్యను. నీ మట్టుకు నీ సంతానము నీ రాజ్యమును నిత్యము స్థిరమగును. నీ సింహాసనం నిత్యము స్థిరపరచబడును”.

ఇంతవరకు నాతాను దావీదు ఇద్దరూ నిలుచుండి యున్నారు. నాతాను ప్రవక్త నిద్రపోవుచున్నవానివలె నున్నాడు. దావీదు రాజు ప్రార్థన గదిలోనికి ప్రవేశించి కూర్చున్నాడు. తర్వాత మోకరించాడు. ప్రభువు తన విషయం ఎంత ఆలోచించాడు, తాను ప్రభువును గురించి ఎంత ఆలోచించాడు అనుకుంటున్నాడు. నాతాను ప్రవక్త మాట్లాడిన మాటలన్ని గుర్తుకు వస్తుంటే కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి. **(సశేషం)**



# 'వినండహో'



'యావత్ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా' అని వీధిలో దండోరా శబ్దం వినగానే ప్రతి ఒక్కరూ చెవులు రిక్కించి వింటారు విషయం ఏంటా? అని. పూర్వ కాలంలో ప్రసార సాధనాలు లేనప్పుడు ముఖ్యమైన విషయాలను ఇలానే దండోరా వేసి వినిపించేవాళ్ళు. ఇప్పుడంటే మనకి ఎవరూ చెప్పకపోయినా యూట్యూబ్, వాట్సాప్, ఫేస్‌బుక్ ద్వారా క్షణాల్లో తెలిసిపోతుంది. గతంలో అయితే ఏదైనా వార్త తెలియాలంటే ఎప్పటికో గానీ తెలియదు. అందుకే అత్యవసరమైనప్పుడు ప్రజలందరికీ తెలియాల్సిన విషయాన్ని గ్రామంలోనో, పట్టణంలోనో ఒక వ్యక్తి తప్పెట వాయిస్తూ ప్రతివీధి తిరుగుతూ విషయాన్ని తెలియజేస్తాడు. కొంతకాలం క్రితం వరకు కూడా ఆటోలో మైకు పెట్టుకొని వీధి వీధి తిరుగుతూ విషయం తెలియజేయటం అందరికీ తెలిసే ఉంటుంది. అబ్బబ్బా... ఏంటీ..ఈ సోదంతా... అని విసుక్కోమాకండి. సాంతం వినే ఓపిక లేకపోతే ఒక్కోసారి మనకే నష్టం జరుగుతుంది. దేవుడు తన బిడ్డలని రక్షించుకోడానికి ఇలానే ప్రవక్తలని, దైవజనులను పంపించి దండోరా వేయించి మరీ హెచ్చరించేవాడు. విన్నవాళ్ళు తమ ప్రాణాలు కాపాడుకున్నారు, విననివాళ్ళు నాశనమైపోయారు. ఈ రోజుల్లో మనుష్యులకి ఏదీ వినే ఓపికకానీ, అంత టైమ్ కానీ ఉండటం లేదు. అయినా కూడా దేవుడు ఎంతో ఓపికతో పెందలకడనే లేచి ఎవ్వరూ నాశనం కాకూడదని చాలా కష్టపడుతున్నాడు. 'మీ చేతి పనుల వలన నాకు కోపము పుట్టించకుందునట్లును, నేను మీకు ఏ బాధయు కలుగజేయకుందునట్లును... యెహోవా పెందలకడ లేచి ప్రవక్తలైన తన సేవకులనందరిని మీ యొద్దకు పంపుచు వచ్చినను మీరు వినకపోతిరి, వినుటకు మీరు చెవియొగ్గకుంటిరి' (యిర్మీయా 25:4-6). దేవుడు ఎంత పెందలకడ లేస్తే మాత్రం ఏం ప్రయోజనం మనం లేవాలి కదా! మన సెల్‌ఫోన్‌కి నిద్రరాదు, మనకీ నిద్రరాదు, మనం ఎప్పటికి పడుకోవాలి, ఎప్పటికి లేవాలి? అయినా కూడా దేవుడు తన ప్రయత్నం మానడంలేదు. 'వినండహో' అంటూ యూట్యూబ్, వాట్సాప్, ఫేస్‌బుక్ ద్వారా మనకి మెసేజ్‌స్ పంపిస్తూనే ఉన్నాడు. మైకులో, టి.వి.లో వాక్యం వినబడుతూనే ఉంది. తాగినవాడు మత్తులో జోగుతూ ఒళ్ళుపాయ తెలియకుండా ఎలా ఉంటాడో, మనం కూడా ఈ లోకపాపమనే మత్తులో జోగుతూ దేవుడు పంపే హెచ్చరికలను పట్టించుకోవడం లేదు. సొదొమ గొమొఱ్ఱా పట్టణస్థుల్లాగా దేవుని మాట పెడచెవినిపెట్టి నాశనమైపోకుండా నీనెవె పట్టణస్థుల్లాగా దేవుని మాట విని మారుమనస్సు పొందితే రక్షింపబడతాము. 1,20,000 మంది ఉన్న నీనెవె పట్టణంలో యోనా ఒకరోజు ప్రయాణమంత దూరం తిరిగి 'ఇంక నలభై రోజులకి ఈ పట్టణం నాశనమవుతుంది' అని ప్రకటించాడు. అప్పుడు నీనెవె పట్టణస్థులందరూ మారుమనస్సు పొంది రక్షింపబడ్డారు. మారుమనస్సు పొందటానికి 40 రోజులు సమయం అవసరం లేకపోయినప్పటికీ ఇప్పుడున్నట్లు క్షణాల్లో వార్తలు తెలిసే టి.వి., ఇంటర్నెట్ అప్పుడు లేవు కాబట్టి ఆ పట్టణంలో ప్రతి ఒక్కరూ రక్షింపబడాలని దేవుడు వారికి 40 రోజులు సమయం ఇచ్చాడు. ఇప్పుడు మనకి కూడా 'మారండి, మారండి' అని ప్రతిక్షణం హెచ్చరికలు పంపబడుతూనే ఉన్నాయి. మారడానికి మనకి ఇంకెంత టైమ్ ఇవ్వాలి? **'వినండహో'** అని ప్రతిరోజూ మైకు పెట్టి మరీ వినిపించే మాటలు వినబడనంతగా దేవునికి దూరంగా ఉంటే సొదొమ గొమొఱ్ఱా పట్టణ ప్రజలకు పట్టిన గతే మనకి కూడా పడుతుంది.


**ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపవలసిన ఫోన్ నంబరు**

**9 4 4 0 2 1 7 7 2 6**

(11వ పేజీ తరువాయి...)

ఒకరోజు మందిరంలో నిద్రిస్తుంటే పాస్టరుగారు నన్ను పేరు పెట్టి పిలిచారు. అంటే బాబు, బాబు అని పిలిచారు. నేను లేచి చూస్తే ఎవరూ లేరు. మళ్ళీ నిద్ర పోయాను. అలానే రెండవసారి, మూడవసారి జరిగింది. నేను భయపడి, దయ్యమేమో అనుకున్నాను. దుప్పటి బిర్రుగా కప్పుకొని పండుకున్నాను. ఉదయాన్నే పాస్టరు గారు వచ్చినప్పుడు రాత్రి జరిగిన సంగతి చెప్పాను. ఆయన బాలుడైన సమూయేలు కథ చెప్పి ప్రభువు నిన్ను తన సేవకై పిలుస్తున్నాడు అని చెప్పాడు. నాలుగైదు నెలలు అక్కడే ఉండి పాస్టరుగారితో కలసి సాక్ష్యము చెప్పసాగాను.

2000 జనవరి 1వ తేదీన ఉదయం పది గంటలకు నేను నా జీవితాన్ని ప్రభువు సేవకు సమర్పించుకున్నాను. మార్చి 5న విజిటింగ్ పరిచర్యకు పటేల్ నగర్ వెళ్ళటానికి సికింద్రాబాద్ స్టేషన్‌కి వచ్చాను. నా చేతిలో డ్రమ్ము వుంది. బస్సు ముందు వైపు పాస్టరుగారు ఎక్కగా వెనుక వైపు నేను ఎక్కుతుంటే వెనుక నుండి రౌడీలు వచ్చి నా నోరు మూసి లాగి ఆటోలో పడేసి, సికింద్రా బాద్ ఏరియాలో కొండ ప్రాంతంలో ఒక పూరిపాకలోనికి తీసుకెళ్ళి నా కాళ్ళు చేతులు తాడుతో కట్టి మధ్యలో వ్రేలాడదీసి బెల్టుతో కొట్టనారంభించారు. గ్యాంగ్‌కి రాకుండా ఎందుకు మానుకున్నావు, గ్యాంగ్ లీడర్ అన్న నిన్ను చంపమన్నాడు అని కొట్టారు. అలా మూడు రోజులు కొట్టారు. గ్యాంగ్‌లో ఉన్నప్పుడు నేనెవరిని కొట్టానో వారు కక్ష తీర్చుకుంటూ కొట్టారు. నేను యేసు ప్రభువును నమ్ముకున్నాను నన్ను వదలండి అన్నాను. మూడవ రోజు వారు నా ముక్కుల్లో, కళ్ళలో కారంపెట్టి నా ముఖం మీద పాస్ పోశారు. రేపు వచ్చి వీడ్ని ముక్కలు ముక్కలుగా నరుకుదాం అని వెళ్ళి పోయారు. నేను యేసుప్రభువా? యేసుప్రభువా? అని అరుస్తూనే ఉన్నాను. అప్పుడు గొప్ప వెలుగు కలిగింది. నా కళ్ళలో, ముక్కులలోని కారం పోయింది. ఆ వెలుగు చిన్నచిన్నగా తగ్గిపోయి చిటికెన వ్రేలంత అయింది. దాంతో నేను నా కట్లు కాల్చి విప్పుకున్నాను. అక్కడ ఒక టేబుల్ ఉంది. దాని మీదకు ఎక్కి తలతో తాటాకు కప్పులో సందుచేసి పైకి ఎక్కి అక్కడ నుండి క్రిందికి దొర్లిపోతూ పడ్డాను. నా శరీరమంతా గీసుకొని పోయి రక్తసిక్తమయింది. నా శరీరమంతా పాస్, లెట్రిన్ వాసన. అక్కడ ఒక మురికిగుంట ఉంటే అక్కడ కడుక్కోవడం మాత్రం నాకు గుర్తుంది. తర్వాత బస్టాండ్‌కి ఎలా వచ్చానో తెలియదు. సరిగ్గా రాత్రి పదకొండున్నర అయింది. ఫిలింనగర్ లాస్ట్‌బస్ ఎక్కాను. కండక్టర్‌కి అంతా చెప్పాను. ఆయన ఆటో మాట్లాడి మా యింటికి పంపించాడు. ఇంటి దగ్గరు నాకు సేవ చేయటం ఇష్టం లేక ఎక్కడికైనా పారి పోయాననని అనుకొంటున్నారు. నా శరీరం మీద గాయాలు చూచి అందరూ ప్రార్థించి నూనె రాశారు. అక్కడే ఉంటే నాకు అపాయమని నన్ను నెల్లూరు పంపించారు. దగదర్తి దగ్గర ఇమ్మానియేలు ప్రార్థన మందిరంలో ఒక సంవత్సరం పరిచర్య చేశాను తర్వాత నెల్లూరులో యేసన్న సభలకు వచ్చాను. హోసన్న మినిస్ట్రీస్‌లో బైబిల్ ట్రైనింగ్ ఇచ్చారు. తొమ్మిది సంవత్సరాలు అక్కడే ఉన్నాను. తర్వాత నాయుడుపేట మన్నారు పోలూరులో సేవ ప్రారంభించాను. నెల్లూరులో నిత్యజీవ పరిచర్యలో బైబిలు ట్రైనింగ్ చేశాను.

మన్నార్‌పోలూరు వాస్తవ్యులు పంట్రంగం (నాగయ్య) కృపాశేఖర్ విజయమ్మగారి రెండవ కుమార్తె భారతితో 2008 డిసెంబర్ 10న నాయుడుపేట తుమ్మూరు లూథరన్ చర్చిలో బిషప్ ప్రసాదరావుగారిచే నా వివాహము జరిగింది. మన్నారు పోలూరులో నివశించే ఆనందం దేవకుమార్‌గారు ఆయన సతీమణి విజయ కుమారిగారితో కలసి ప్రభువు సేవలో గొప్ప సహకారిగా ఉన్నారు. వారు నన్ను బహుగా ఆదరించారు. ఈ సాక్ష్యము నిమిత్తము ప్రభువు నామమునకు మహిమ కలుగును గాక! ఆమెన్.

# సృష్టికర్త

దేవుడు నాలుగవ దినమున ఆకాశమందు జ్యోతులను (సూర్య చంద్ర నక్షత్రములను) చేసెను.

పగటిని ఏలుటకు దేవుడు ఆకాశ విశాలమందుంచిన పెద్ద జ్యోతిని మనం సూర్యునిగా గుర్తిస్తున్నాం. దేవుని సృష్టిలో భాగమైన సూర్యుని గురించి కొన్ని ఆసక్తికరమైన సంగతును తెలుసుకుందాం. మన విశ్వాన్ని నిరంతరం పరిశోధిస్తున్న శాస్త్రవేత్తల అంచనా ప్రకారం సూర్యుని వయస్సు 460కోట్ల సంవత్సరాలు.

మొత్తం సౌర కుటుంబం బరువులో సూర్యుని బరువు 99.86%. సూర్యుని బరువు 20లక్షల ట్రిలియన్ ట్రిలియన్ టన్స్ అంటే 20,000000000000000000000000 టన్నులు.

విస్తీర్ణంలో సూర్యుడు ఎంత పెద్ద గ్రహమంటే, ఒక్క సూర్యునిలో 10 లక్షల భూగ్రహాలను సర్దేయొచ్చట.

సూర్యునికి భూమికి గల దూరం 15కోట్ల కి.మీ. 15 కోట్ల కి.మీ దూరాన్ని చేరాలి అంటే 97కి.మీ/అవర్ వేగంతో వెళ్ళే వాహనంలోనే 170 సం॥లు పడుతుంది.

సూర్యుని ఉపరితలంపై ఉష్ణోగ్రత 5500 డిగ్రీల సెల్సియస్. సూర్యుని మధ్యభాగంలో ఉష్ణోగ్రత 1,36,00,000 డిగ్రీల సెల్సియస్.

ఒక సెకనులో సూర్యునిలో విడుదలయ్యే శక్తి ఈ ప్రపంచం మొత్తానికి 1000 సం॥లకు సరిపోతుంది. సూర్యుడు విడుదల చేసే శక్తిలో కేవలం 1/10,000 వంతు మాత్రమే భూమిని చేరుతుంది.

సూర్యుని మధ్యభాగంలోని వేడి సూర్యుని పైభాగానికి చేరడానికి దాదాపు 10 లక్షల సం॥ల సమయం పడుతుందట.

సూర్యుని వేడంతా భూమి మీదకి వస్తే భూమి మీద ఉన్న మంచు మొత్తం కేవలం 3 ని॥లలో కరిగిపోతుంది. ఒకవేళ సూర్యుడు లేకుంటే లేదా అకస్మాత్తుగా మాయమైపోతే అతి కొద్ది రోజులలోనే భూమి మీద ఉష్ణోగ్రతలు -240 డిగ్రీల సెల్సియస్‌కి పడిపోతుంది.

భూమి మీద జీవరాశుల మనుగడ కేవలం సూర్యుని శక్తివలన సాధ్యపడుతుంది అని చెప్పవచ్చు. సూర్యరశ్మి లేకుంటే మనుష్యులు, పక్షులు,జంతువులు, చెట్లు, పురుగులు ఏ రకమైన జీవము భూమిపై మనుగడ సాగించలేదు.

సూర్యుని శక్తి భూమిపై మనుగడను ప్రభావితం చేసినట్లే, సూర్యుని ఆకర్షణ శక్తి సౌరకుటుంబంలోని గ్రహాలు, నిర్దిష్టమైన భ్రమణ వలయాలు, వాటి స్థానాలను నియంత్రిస్తుంది.

భూమిని భూమి మీద వాతవరణాన్ని, జీవరాశుల్ని ఇంతగా ప్రభావితం చేయగల సూర్యున్ని సృజించి, దానికొక కట్టడను నియమించిన దేవున్ని, ఆయన మన కొరకు చేసిన అద్భుతమైన సృష్టి కొరకు అనునిత్యం ఆయనను స్తుతించాలి. పౌలు భక్తుడు చెప్పినట్లు దేవుని నిత్యశక్తి, ఆయన గుణగణాలు అన్నీ ఆయన చేసిన సృష్టిని గూర్చి ఆలోచించడం వలన తెలుస్తుంది. *'ఆయన అదృశ్యలక్షణములు అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును. జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి" రోమా 1:20.*

పరమ తండ్రియైన దేవుడు మానవుల మనుగడకు ఏమి అవసరం, ఏ ఏ పరిమాణాలలో అవసరమో అన్నీ ముందుగా సృష్టించి ఆ తరువాతనే మనుష్యుల్ని సృజించాడు. దేవుడు మన పట్ల చూపిస్తున్న శ్రద్ధకు ప్రేమకు కృతజ్ఞతగా మనమేమి ఇవ్వగలం? సరిపోల్చలేని ఆ ప్రేమను నిత్యము స్తుతించడం ద్వారా అనునిత్యం ఆయనను జ్ఞాపకం చేసుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తూ ఆయనకు కృతజ్ఞత చూపుదాం.

సాక్ష్యము

# రక్షించిన వెలుగు

నా పేరు జాకబ్. మాది గుంటూరు జిల్లా క్రోసూరు మండలం ఊటుకూరు గ్రామంలో మా తండ్రి జ్ఞాన సుందరం తల్లి లక్ష్మి నివసించారు. వారికి మేము నలుగురు సంతానం. ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు. నేను నాల్గవ వాడిని. మేము గంగదేవతను, వెంకటేశ్వర స్వామిని పూజించేవారం. ఊటుకూరు ప్రక్కన నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉరవకళ్ళ దగ్గర గంగమ్మ కొండ దగ్గర జరిగే జాతరలో మా తండ్రి ప్రముఖ పాత్ర వహించేవాడు. మా అమ్మమ్మగారి ఊర్లోనే ఎలిమెంటరీ చదివాను. తర్వాత మా కుటుంబము హైదరాబాదుకు తరలి వచ్చాము. అక్కడ నేను ఇంటర్ వరకు చదివాను.

మా తండ్రిగారు జూబ్లిహిల్స్‌లోను, బొల్లారంలోను సెక్యూరిటీగార్డుగా పనిచేశారు. కుటుంబ పోషణకై రాత్రుల్లో కూడా పనిచేసి ఎక్కువ డబ్బు సంపాదించేవాడు. తోటి పని వారిలో కొందరు అసూయ పడేవారు. ఒక రోజు సాయంత్రం కొందరు కిరాయి గూండాలు మా ఇంటికి వచ్చి మా తండ్రిని ఇంట్లో నుండి బయటకు ఈడ్చి దారుణంగా మా కండ్లముందే కొట్టారు. నేను ఒక ఇనుపరాడ్ తీసికొని వారి మీదకు వెళ్తుంటే మా ఇంట్లో వారు ఇరుగు పొరుగు వారు నన్ను ఇంట్లో పెట్టి తాళం వేశారు. సంఘటన చూచిన వాళ్ళెవరు న్యాయం చెయ్య లేదు. నాలో ప్రతీకార జ్వాల రగులుతూ వచ్చింది. నా తండ్రిని కొట్టిన వారినే కాక వారి కుటుంబమును నాశనం చెయ్యలని దివారాత్రులు ఆలోచించ సాగాను. కడప వెళ్ళి నాటు బాంబులు తెచ్చి వారిని చంపాలను కొన్నాను. కాని బాంబులు ఒక్కోసారి మనకే హాని కలిగిస్తాయని తెలుసుకొని ఆ ప్రయత్నం విరమించాను. అక్కడే రాజు అనే రౌడీ షీటరు కత్తి వాడుక చెయ్యటం నేర్చుకో అని సలహా ఇచ్చాడు.

తర్వాత సికింద్రాబాదు పద్మారావునగర్ లో ఒక అపార్ట్ మెంట్ సెక్యూరిటిగా మా తండ్రి పనిచేయసాగాడు. మేము అక్కడే నివశించేవారము మా ఇంటి ఎదురుగా రౌడీషీటరు ఉండేవాడు. అతని దగ్గర నేను సలహాలు తీసుకొనేవాడిని. సికింద్రాబాదులో ఉండే రౌడీలతో సహవాసం చేయసాగాను.

మూడునెలల వరకు వాళ్ళు నన్ను నమ్మలేదు. నమ్మకం ఏర్పడిన తర్వాత వాళ్ళు నన్ను తమ గ్యాంగ్‌లో చేర్చుకొన్నారు. కత్తి వాడటం మొదట నేర్పించారు. రెజిమెంటల్ బజారులో గ్యాంగ్ లీడరు మామూళ్ళడిగించే వాడు. పదిమందిలో ఎలా తప్పించుకోవాలో నేర్పించాడు. అలా మూడు సంవత్సరాలు గడిచాయి. నేను రౌడీ షీటరునయ్యాను. త్రాగుడు, జూదం, వ్యభిచారం బాగా అలవడ్డాయి. నాకు ఆరోగ్యం క్షీణించనారంభించింది. కడుపులో తీవ్రమైన నొప్పి బయలుదేరింది. ఆ నొప్పికి తట్టుకోలేక ఇంకా త్రాగేవాడిని. అరవైఅయిదు కేజీలు బరువు ఉండేవాడిని ఇరవైఅయిదు కేజీలకు వచ్చాను. డాక్టరు దగ్గరకి తీసుకెళ్ళారు. నా గుండెలో చిల్లులు పడినవని చెప్పారు. అప్పుడప్పుడు మూర్ఛ(ఫిట్సు) వచ్చి పడిపోయేవాడిని. జూబ్లిహిల్సులోని తెలిసిన వారు రికమెండ్ చేసినందున అపోల్లో హాస్పటల్లో పరీక్షించారు. ప్రేగులు ఒక ప్రక్క కొరుక్కుపోయినవని కడుపులో రక్తం గడ్డలు ఏర్పడినవని చెప్పారు. దాని మీద పచ్చకామెర్లు వచ్చినవి. నేను చనిపోతానని తేల్చేశారు. లక్షలు ఖర్చు చేసినా నేను బాగవనని చెప్పారు. ఇక నేను దేవాలయా లన్నీ దర్శిస్తూ తిరిగాను. కాని డాక్టరు అలా డబ్బు ఖర్చు చేయకుండా అతను చనిపోతాడు కదా అప్పుడు అవసరమైన ఖర్చులకు దాచమన్నారు. నేను తిరుపతికి ఏడుసార్లు వెళ్ళి నీరసించిపోయాను.

మా యింటి ప్రక్కనున్న హిందువులు నన్ను యేసు ప్రభువును నమ్ముకో అన్నారు. పెద్ద దేవుళ్ళు నాకు ఏమి

సాయం చెయ్యలేదు, ఈ చిన్న దేవుడు ఏమి చేస్తాడు అన్నాను. మా ఊరివాడైన నాగేశ్వరరావు అనే ఆయన యల్.బి.నగర్‌లో ఉంటున్నాడు. ఆయన యేసుప్రభువును తెలుసుకున్నాడు. ఒకరోజు బైబిలు తీసుకొని వచ్చి నాకిచ్చి చదవమన్నాడు. నేను యేసుప్రభువు ద్వారా రక్షించబడ్డాను. నువ్వు కూడా యేసుప్రభువు ద్వారా స్వస్థత పొందుతావు ఆయనను విశ్వసించు అన్నాడు. నన్ను మందిరానికి రమ్మని బలవంతం చేసేవాడు. నాకు నిత్యము యేసును గురించి చెప్తుండేవాడు. ఆ బోధలన్నీ విన్న మా అమ్మ యేసును నమ్ముకుంది.

సికింద్రాబాద్‌లో ఒక చర్చికి వెళుతూవుండేది. రోజూ ఇంట్లో ప్రార్థన చేసుకొనేది. నాకు అన్నం పెట్టడానికి నా వద్దకు వస్తే నువ్వు ప్రార్థన చేసుకున్న చేతులతో నాకు అన్న పెట్టవద్దు అన్నాను. ప్రార్థన చేస్తే ఒప్పుకునేవాడిని కాదు. అందువలన ఆమె బాత్రూంలోకి వెళ్ళి ప్రార్థన చేసుకొనేది. ఒకరోజు నేను బాత్రూంలోకి వెళ్తుంటే మా అమ్మ అక్కడ నా కొరకు ఏడుస్తూ ప్రార్థిస్తుంది. నాకు కోపం వచ్చి బాత్రూం తలుపును కాలితో గట్టిగా తన్నాను. ఆ తలుపు తగిలి మా అమ్మ తలకు గాయం అయ్యి నెత్తురు వచ్చింది. వెంటనే నా కాళ్ళు చేతులు చచ్చుపడి పోయాయి. నన్ను ఎత్తుకొని వెళ్ళి ఇంట్లో పండేశారు.

ఇంతలో సికింద్రాబాద్ నుండి ఫిలింనగర్‌కు మా కాపురం మారింది. అక్కడ నెలరోజులు బెడ్ మీద ఉన్నాను. ఒకరోజు గంజి పిసికి నా నోట్లో పోస్తుంటే ఫిట్సు వచ్చాయి. నానోట్లో నుండి నెత్తురు వస్తుంటే మా అమ్మ పెద్దగా అరవటం మొదలుపెట్టింది. మా యింటి ఎదురుగా కొందరు క్రైస్తవ యవ్వనస్తులు నివశించే పూరిపాక వుంది. ఆ యవ్వనస్తులు మా తండ్రితో కలసి నన్ను మందిరములోనికి తీసికొని వెళ్ళారు. నన్ను మా నాన్న చర్చిలోనికి మోసికొని వెళ్ళి పండేస్తుండగా మా నాన్న కాలుకు స్వస్థత కలిగింది. అంతకుముందు ఆయన కాలు జబ్బుతో బాధపడేవాడు. ఒక్కసారి ఆలయంలో అడుగు పెడితేనే కాలుకు స్వస్థత కలిగింది. కనుక దేవుడు ఈ ఆలయంలో ఉన్నాడని నమ్మాడు. నన్ను ఆ మందిరములోనే ఉంచాడు. పాస్టరుగారు నా కొరకు ప్రార్థన చేసి కొబ్బరినూనె పూసి కొన్ని బొట్లు నా నోటిలో వేసి ప్రార్థించాడు. అప్పుడు ఫిట్సు ఆగి పోయాయి. అక్కడి విశ్వాసులు నా కొరకు ఉపవాస ప్రార్థనలు చేయసాగారు. నువ్వు చేసిన పాపాలు దేవుని దగ్గర ఒప్పుకో అని చెప్పారు. నేను చేసిన పాపాలు జ్ఞాపకం వచ్చినప్పుడు నాకు బహు దుఃఖము కలిగింది. ఏడుస్తూనే ఉన్నాను. అర్థరాత్రివేళ సిలువలో వ్రేలాడుతున్న యేసు కనిపించాడు. ఆయన శరీరం నుండి రక్తం కారుతుంది. కొన్ని రక్తపు చుక్కలు నా మీద పడుతుండగా నేను చూశాను. నేను మనుష్యులను పొడిచినప్పుడు కొంత రక్తము చింది నా మీద పడేది. ఇప్పుడు యేసుప్రభువు రక్తం నా మీద పడుతుంటే నేను భయపడి, యేసును నేను పొడవలేదు. యేసును నేను పొడవలేదు అని అరవటం మొదలుపెట్టాను. నేను పొడవలేదు అని అరుస్తూనే ఉన్నాను. అప్పుడు మందిరములోని పాస్టరు నా వద్దకు వచ్చి ఏమయ్యింది బాబు అని అడిగాడు. అయ్యా, యేసును నేను పొడవలేదయ్యా, ఆయన రక్తం నా మీద పడిందయ్యా అన్నాను. నీవు ఎలా లేచి నిలుచున్నావు. నిన్నెవరు నిలువ బెట్టారు? అని అడిగాడు. యేసుప్రభువు తన రక్తంతో నిన్ను కడిగాడు, నిన్ను రక్షించాడు అని చెప్పి, మరునాడు ఆదివారం అదే మందిరంలో నా సాక్ష్యం చెప్పించాడు. అప్పటి నుండి నేను మందిరంలోనే ఉంటూ మందిరం ఊడుస్తూ ఉన్నాను. తరువాత హాస్పిటల్‌కి తీసికొని వెళ్ళారు. నన్ను పరీక్షలు చేసి నా గుండె నార్మల్‌గా ఉంది, పేగులు శుభ్రంగా ఉన్నాయి, కామెర్లు కూడా బాగయ్యాయని చెప్పారు. రెండు వారాలు మందిరంలో ఉన్నాను. మా తల్లిదండ్రులు కుటుంబ సమేతంగా యేసును విశ్వసించారు.

**(మిగతాది 8వ పేజిలో)**


# ఇశ్రాయేలుకు (క్రైస్తవులకు) తెలివిలేదు, యోచింపరు

ఇశ్రాయేలీయులకి తెలివిలేదు అని దేవుడు తిడుతుంటే 'అయ్యో పాపం' అని ఇశ్రాయేలీయుల మీద జాలిపడితే మనకంటే అమాయకులు ఇంకెవరూ ఉండరు. క్రైస్తవుల సంగతి దేవునికి బాగా తెలుసు. బైబిల్లో ఇశ్రాయేలీయుల కొరకు వ్రాయబడిన ఆశీర్వాదాలన్నీ వాళ్ళ అకౌంట్‌లో వేసుకొని తిట్లు, శాపాలు మాత్రం ఇశ్రాయేలీయులకు వదిలేస్తారని అర్ధమయ్యే 'నా జనులు' అని కూడా అన్నాడు. ఈ రోజుల్లో దేవుని ప్రజలు అంటే క్రైస్తవులే కదా. అంటే క్రైస్తవులు యోచింపరు అని. యోచించడం అంటే ఆలోచించడం. క్రైస్తవులు ఏ విషయం ఆలోచించాలి? మనుష్యులు కల్పించిన పద్ధతులేమిటి? దేవుడు చెప్పిన పద్ధతులు ఏమిటి? అనే విషయం ఆలోచించాలి. కానీ క్రైస్తవులు ఆలోచిస్తున్నారా? మచ్చుకు ఒక ఉదాహరణ. ఎవరైనా వారి పుట్టిన రోజును ఏ రోజున పుట్టారో ఆ రోజే చేసుకుంటారు. ఒకవేళ వారి పుట్టినరోజు తెలియకపోతే పుట్టినరోజు చేసుకోరు. మరి యేసుప్రభువు పుట్టింది డిసెంబర్ 25న కాదు. ఎవరో కల్పించిన పద్ధతిని క్రైస్తవులంతా అంగరంగ వైభవంగా క్రిస్మస్ పండుగ చేసుకుంటున్నారు. యేసుప్రభువు డిసెంబర్ 25న పుట్టాడు అనడానికి ఎలాంటి చారిత్రక ఆధారాలు లేకపోయినప్పటికీ విద్యావిహీనులవలె విధ్యాధికులు, మేధావులు కూడా అనాలోచితంగా క్రిస్మస్ పండుగ ఆచరిస్తున్నారంటే, క్రైస్తవులు (నా జనులు) 'యోచింపరు' అని దేవుడు చెప్పడం సబబేగా. ఇంకా విచిత్రం ఏమిటంటే క్రిస్మసే కాకుండా 'సెమీక్రిస్మస్' అని తినడానికి, త్రాగటానికి, చిందులేయడానికి ఒక క్రొత్త పండుగను సృష్టించారు. ఈ క్రిస్మస్, సెమీక్రిస్మస్ అనేవి మనుష్యులు కల్పించిన పద్ధతులా, దేవుడు ఆచరించమని చెప్పాడా? "జనులు తినుటకును త్రాగుటకును కూర్చుండి,ఆడుటకు లేచిరి. అని వ్రాయబడినట్లు వారిలో కొందరివలె మీరు విగ్రహారాధకులై యుండకుడి" (1కొరింథీ. 10:7). అలాగే ఎవరైనా చనిపోతే ప్రతి సంవత్సరం చనిపోయిన తేదీన జ్ఞాపకార్థకూటము పెట్టుకుంటారు. కాని యేసుప్రభువు చనిపోయిన రోజు మాత్రం ప్రతి సంవత్సరం నెలా, తేదీ మారిపోతుంటాయి. ఇది కూడా మనుష్యులు కల్పించిన పద్ధతి ప్రకారం జరుగుతుంది. క్రైస్తవులు వాళ్ళ ఇళ్ళలో పుట్టినరోజులు, జ్ఞాపకార్ధ ఒకే నెల, ఒకే తేదీన చేసుకుంటారు. కానీ, యేసు ప్రభువు పుట్టింది ఏ రోజో తెలియనప్పటికీ డిసెంబర్ 25 అని ఎవరో చెప్పారు కాబట్టి పుట్టినరోజు చేస్తారు. చారిత్రక ఆధారాలు ఏమి లేకుండా ఎవరో నోటిమాటతో చెప్పిన దానిని క్రైస్తవులు నిష్టగా ఆచరించడం సబబేనా? పెద్ద పెద్ద చదువులు చదివి ఉన్నత స్థానాలలో ఉన్న క్రైస్తవులు సైతం ఈ విషయాలని యోచింపడం లేదు. గుడ్డెద్దు చేలో పడ్డట్టు మనుష్యులు కల్పించిన పద్ధతులను ఆచరిస్తున్నారే తప్ప దేవుడు చెప్పింది చేయడం లేదు. "వారు, మానవులు *కల్పించిన పద్ధతులు దేవోపదేశములని బోధించుచు నన్ను వ్యర్థముగా ఆరాధించుచుదురు అని వ్రాయబడినట్టు వేషధారులైన మిమ్మును గూర్చి యెషయా ప్రవచించినది సరియే"* (మార్కు 7:7). దేవుడు చెప్పని, బైబిల్లో వ్రాయబడని ఇలాంటి ఆచారాలను ఎన్నిటినో క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్నారంటే వారికి తెలివి ఉన్నట్లేనా? ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునైయున్నది అని దేవుడు చెప్పిన **'నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను'** అన్నది కదా క్రైస్తవులు నిష్టగా పాటించాల్సింది. దేవుడు చెప్పింది కాకుండా మనుష్యులు కల్పించిన పద్ధతులను తూ.చ. తప్పకుండా పాటిస్తూ దేవున్ని వ్యర్థముగా ఆరాధించటం తెలివిగలవాళ్ళు చేస్తారా? అందుకే దేవుడు చెప్తున్నాడు 'ఇశ్రాయేలుకు తెలివిలేదు, నా జనులు యోచింపరు' అని. మరి మీరు ఎప్పుడైనా ఆలోచించారా?

**(సశేషం)**

# బైబిల్ ప్రాముఖ్యత

బైబిల్ ధ్యానం దైనందిన జీవితంలో ఒక భాగమవ్వాలి. ధ్యానమే కాదు వాటిని అనుసరించి నడుచుకోవాలి. జార్జి ముల్లర్‌గారి పేరు ఇప్పటికీ మన క్రైస్తవులలో వినని వారుండరు. ఆయన "విశ్వాసము"నకు మారుపేరు అని నేనంటుంటాను. ఆయన ఇంగ్లాండు దేశంలో బ్రిస్టల్ అనే పట్టణంలో ప్రార్థన, విశ్వాసపు పునాదుల మీద తన అనాథ శరణాలయమును నడిపించాడు. ఆయన తన 69వ యేట ఏమన్నాడంటే "పది మందికి ఉపయోగపడే ఈ మంచిపనిలో నేను సంతోషంగా ఉన్నానంటే దానికి ఒకే ఒక కారణం నేను పరిశుద్ధ గ్రంథమును ప్రేమించడమే. ప్రార్థనా పూరిత మనస్సుతో ఈ బైబిలంతా సంవత్సరా నికి నాలుగుసార్లు చదవడం నా అలవాటు. చదివి దానిని నా హృదయానికి అన్వయించుకొని నా జీవితంలో అనుసరిస్తున్నాను. ఈ అర్వై తొమ్మిది సంవత్సరాలుగా నేను సంతోషంగా, సంతోషంగా ఉన్నాను" అన్నాడు.



బైబిలు చదివి అర్థం చేసుకోవడం కష్టమే. కొన్ని భాగాలను సందర్భం తెలిసి ఉండాలి. వ్రాసిన కాలం తెలిసి యుండాలి. అలాంటి తెలియని సందర్భాలలో బైబిల్ రీడర్సును, సంఘకాపరిని, తల్లిదండ్రులని అడిగి తెలిసు కొవడం మంచిది. మీకు జ్ఞాపకం ఉందా అపొస్తలుల కార్యములు 8:25లో ఇథియోపీయుల రాణియైన కందాకే, మంత్రియైన నపుంసకుడు యెరూషలేము నుండి తన రథము మీద తిరిగి వెళుతూ యెషయా గ్రంథము చదువు తుంటాడు. అప్పుడు ఆత్మచే ప్రేరేపింపబడిన ఫిలిప్పు అతనిని చేరి "నీవు చదువుచున్నది గ్రహించుచున్నావా?" అని అడిగినప్పుడు "ఎవడైనను త్రోవ చూపకుంటే నేనేలాగు గ్రహింపగలను" అనగా ఫిలిప్పు రథమెక్కి దారిలో ఆ మంత్రికి, అతని ప్రశ్నలకు విపులంగా సమాధానం చెపుతూ కృపను గూర్చి ప్రకటించెను. ఇలా వాక్యమును విపులీకరించడం ద్వారా ఆ మంత్రికి రక్షణ, సంతోషం కలిగెను. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను. మంత్రి సంతోషించుచు తన త్రోవను వెళ్ళెను అపొ.కార్య. 8:39. కాబట్టి మనమిక్కడ తెలిసికున్న విషయం ఏమంటే వాక్యాన్ని అర్థం చేసుకొనుచు చదవాలి. దానికి అవసరమైన నిఘంటువులు, ఆత్మీయమైన వ్యాఖ్యానములు లాంటివి ప్రతి గృహములో ఉండడం అవసరం. పెద్ద పెద్ద భవనాలు కట్టుకొంటాం, అందులో ప్రార్థనా గది ఉందా? దిన పత్రికలకు, వారపత్రిక, పక్షపత్రిక, మాస పత్రికలకు చందాదారులుగా ఉంటాం. గృహమును అలంకరించటానికి ఎంతో వ్యయం చేస్తాం కాని కుటుంబంలో రెఫరెన్సు బైబిల్, బైబిల్ నిఘంటవు ఉన్నాయా? మనలను మనమే పరీక్షించుకుందాం.

రక్తమాంసములతో ఉన్న మన శరీరమునకు బేధిక మైన ఆహారం ఎంత అవసరమో మన ఆధ్యాత్మిక జీవితానికి వాక్యము అంతే అవసరం. ఆహారం తీసుకోవడానికి కొన్ని ఇష్టాలు, అలవాట్లు, సమయా సమయాలు ఉంటాయి. అలాగే ఈ నూతన సృష్టియైన ఆత్మీయ జీవిత ఎదుగుదలకు కూడా ఒక ప్రత్యేక పద్ధతిలో, క్రమము తప్పక ఒక మోతాదు ప్రకారం తీసుకొనిన ఆధ్యాత్మిక వాక్యపఠనం ఎంతో మేలు చేస్తుంది. బైబిల్ చదవడానికి ఒక క్రమం, అలవాటు ఉండాలి. అలాగే ఒక ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తే మంచిది. లేకపోతే మర్చిపోతాం. మన అనుదిన జీవితంలో నిద్రలేవడం మొదలు నిద్రపోయే వరకు చాలా చర్యలు కేటాయించబడ్డ సమయంలోనే చేస్తాం. మరి వాక్య ధ్యానమునకు, వ్యక్తిగత వాక్య ధ్యానమునకు, కుటుంబ. ప్రార్థనలకు మనమెందుకు సమయాన్ని కేటాయించలేకపోతున్నాం. ఎందుకు ఈ

విషయానికి ప్రాధాన్యత ఇవ్వలేకపోతున్నాం! ప్రయత్నిద్దాం! ఉదయాన్నే పనులను పురమాయించకోడానికి ముందయితే చాలా మంచిది. యేసుక్రీస్తు పెందలకడనే, ఇంకను చీకటిగా ఉండగానే తండ్రి సన్నిధికి వెళ్ళేవాడు. సరే బైబిల్ ధ్యానము నకు ఉదయమో లేదా సాయంత్రం అన్ని పనులు ముగిసిన తర్వాతనో, మధ్యలో ఎప్పుడైనా సరే ఏ సమయంలో ధ్యానించుచున్నావో అనేది ప్రశ్న కాదు ఇక్కడ, అసలు బైబిల్ ధ్యానమునకు ప్రత్యేక సమయం ఉందా? దానిని క్రమంగా వాక్య ధ్యానం, తద్వారా ఆయన చిత్తానుసారమైన నడవ డికకు వాడుకుంటున్నామా అనే స్వీయ పరిశీలన కావాలి.

మొదటిగా బైబిల్లోని 66 పుస్తకాల్లో ఉన్న మూల కథలను విపులంగా తెలుసుకుంటే మంచిది. బైబిల్ పుస్తకాలను, పుస్తకాలలోని మూల వచనాలను కంఠస్థం చేస్తే కూడా మంచిదే. ఇష్టమైన వాక్యాలను, అధ్యాయాలను వీలైనంత వరకు మరీ మరీ చదువుతూ ఉంటే దేవుడు తప్పక మాట్లాడుతాడు. వీలైనంత వరకు మీ అంతట మీరే ఒక ప్రణాళిక వేసుకొని, ఆదికాండం నుండి ప్రకటన వరకు చదవటానికి ప్రయత్నం చేయండి. ఇంకా వీలైతే మీకు ఇష్టమైన బైబిల్ వ్యక్తులను, స్థలాలను, సందర్భాలను, వచనాలను, పేరాగ్రాఫ్లను అధ్యాయం చేయడం మంచిది. వ్యక్తిగతంగా ఏకాంతంలో ధ్యానం చేయడం ఎంత అవసరమో, ఒక గ్రూపుగా కూడా బైబిలును ధ్యానం చేయడం ఆత్మీయ జీవితానికి అంతే మేలు కూరుతుంది.

చాలామంది యౌవనస్తులే కాక 10, 12 సం॥రాల వయసు పిల్లలు కూడా చందమామ, బుజ్జాయి ప్రభలు, పత్రికలు పెద్దపెద్ద నవలలు మొదటి పేజి నుండి చివరి పేజి వరకు చదవందే కూర్చున్న స్థలం నుండి పైకి లేవరు. ఇక వేసవి సెలవులొచ్చాయంటే వారికదే పని. ఆంధ్రప్రభ, పత్రికలలో సీరియల్ కొరకు తదుపరి కాపీ ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తుంటారు. ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే బైబిల్ చదివేటప్పుడు ఎక్కడో ఒక పేజీ తెరచి అందులో ఏవో కొన్ని వరుసలు చదివి బైబిలు మూసివేసే వారు మన క్రైస్తవులలో అనేకులు ఉన్నారు. **(సశేషం)**

**(22వ పేజీ తరువాయి...)**

ప్రేమించట్లేదని నీకెందుకు అనిపించింది? అడిగింది రమ్య. అవన్నీ వద్దు జస్ట్ నా ప్రశ్నకు సమాధానం చెప్పు. నీవు మీ మమ్మీని ప్రేమిస్తున్నావా? అన్నాడు సూటిగా.

యస్ డాడ్ అంది రమ్య ఎంతో కాన్ఫిడెంట్ గా. నీవు మమ్మీని ప్రేమిస్తే ఆమె మాట వినాలి అన్నాడు తండ్రి. అదేంటి డాడీ మమ్మీని ప్రేమిస్తే నా ఇష్టాయిష్టాలను ప్రక్కన పెట్టి మమ్మీ మాట వినాలా? అంది రమ్య ఆశ్చర్యంగా.

అవును, యేసయ్య తన తండ్రియైన దేవున్ని ప్రేమించాడు కాబట్టే ఎంత కష్టమైనా, బాధైన తండ్రి మాట విని, ఆయన చెప్పినట్లు సిలువపై మరణించాడు. సిలువ మరణం ఎంత భయంకరం, ఎంతో నొప్పిని భరించాలి. దానిని ఎవరైనా కోరుకుంటారా? ఇష్టపడతారా? కాని యేసయ్య తన తండ్రిని ప్రేమించి ఆయన మాట విన్నాడు. అందుకే మనందరి కొరకు సిలువపై మరణించాడు. ఫలితంగా ఈ రోజు దేవునితో సమానంగా అందరి పూజలు అందుకుంటున్నాడు చెప్పాడు తండ్రి. అంటే నీవు మీ అమ్మను ప్రేమిస్తే ఆమె మాట వింటావు అన్నాడు తండ్రి. రమ్య ఆలోచనలో పడింది.

మరునాడు రమ్య తను అల్లరితో కూడిన ఆటపాటలలో పాల్గొనని తల్లికి ప్రామిస్ చేసి స్కూల్‌కి వెళ్ళింది. అనుకోకుండా సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొనే అవకాశం వచ్చింది రమ్యకు. దేవుడు తనకిచ్చిన పనిగా భావించి సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొంది రమ్య. పోటీలో రమ్య సైన్స్ ప్రాజెక్ట్ మొదటి స్థానంలో నిలిచింది. అంతేకాక చివరి నిమిషంలో పాల్గొనినప్పటికి చక్కని ప్రదర్శన ఇచ్చినందుకు స్కూల్ యాజమాన్యం రమ్యను ఎంతో మెచ్చుకున్నది. కరతాళ ధ్వనులు మిన్నంటగా రమ్య హృదయం సంతోషంతో నిండిపోయింది. మనసులోనే దేవునికి కృతజ్ఞతలు తెలుపుకుంది రమ్య.

కంఠతవాక్యము: మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు

1యోహాను 5:3

# మదర్ తెరీసా

మీరు పరిశుద్ధులై యుండవలెను. మీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను (లేవీయ. 19:2). మనం ప్రతి ఒక్కరిని పరిశుద్ధత వైపు నడిపించ డానికి సహాయపడే వారిగా ఉండాలని మదర్ తెరీసా చెబుతారు. ప్రతిఒక్కరు పరిశుద్ధతతో నుండుటకు పిలువబడి, దానిలో పరిపూర్ణత సాధించుటకు పాటుపడాలి. మన పర లోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మనమును పరిపూర్ణులుగా ఉండబద్ధులము (మత్తయి 5:48). మదర్ తెరీసాకు ప్రీస్ట్ అంటే నిజంగా మరొక క్రీస్తే. ఈనాటి ప్రపంచంలో అద్దంలో యేసుప్రభువును మనతో ఉండేట్లు చేసేవాడే ప్రీస్ట్. దేవుని యొక్క ప్రేమను ప్రపంచానికి చూపించే సజీవ వెలుగు. తండ్రి యొక్క చిత్తానుసారం, పూర్తిగా కుమారునితో వుండి పరిశుద్ధాత్మనడిపింపుతో నడుచుకొని ప్రభువు యొక్క స్థానంలో మరో క్రీస్తుగా ఉన్నవారే ఈనాటి ప్రీస్ట్. పరిశుద్ధత అనేది వారికి ప్రత్యేకమేమీ కాదు. పరిశుద్ధత అనేది ప్రీస్ట్ చేసే కొలువైయున్నది. తండ్రియైన దేవుడు ప్రీస్టు జీవితంలో క్రీస్తును కనబరచి ఆయన జీవితం ద్వారా ప్రేమను వ్యాపింప జేస్తాడు. పరిశుద్ధమైన ప్రీస్టుల వలన మదర్ తెరీసా, సిస్టర్స్ కూడా పరిశుద్ధతతో ప్రజలకు పరిశుద్ధమైన సేవ చేస్తారని చెబుతారు. ప్రతీ చోట ప్రజలు దేవుని తెలుసుకోవాలనే తృష్ణ మరియు దేవుని పరలోక జ్ఞానము ప్రీస్టు ద్వారా తీరుతుంది. ప్రీస్టు లేరంటే ఆరాధన లేదు, క్రీస్తు బల్లలో పాలుపంపులుండవు. అందువలన మదర్ తెరీసా తనకు మంచి ప్రీస్ట్‌లను ప్రసాదించమని ప్రార్థించేవారు.

మదర్ తెరీసా నన్‌గా తన స్వంత అనుభవం క్రొత్తగా చేరిన నన్స్‌కు శిక్షణనిచ్చుటలో ఉపయోగపడేది. క్రీస్తు ప్రభువుకు పెళ్ళికియ్యబడిన వధువులు. పరమాత్ముని భార్యగా ఎంతో హుందాగా, పరిశుద్ధంగా లోబడి ఎంతో బాధ్యతా యుతంగా జీవితాన్ని గడపాలని బోధించేవారు. వినయము, విధేయతతో పరిశుద్ధతను సాధించవచ్చని మదర్ తెరీసా బోధించేవారు. కన్యకయైన మరియ ప్రభువు దాసురాలిగా తన హృదయం వినయ విధేయతలతో నిండినదై సృష్టికర్తను గర్భం దాల్చేంత పవిత్రంగా వుండి దేవునిచే ఎన్నుకోబడింది. దేవుని కార్యము తెలుసుకొనినదై, వెంటనే లోబడి దేవుని మాట చొప్పున జరుగునుగాక అని మరియ తన వినయ విధేయతలను చాటుకుంది. మదర్ తెరీసా కన్య మరియ గురించి తన హృదయాంతరములోని ప్రేమాభిమానాన్ని ఎంతో గొప్పగా వివరించేది. కన్యకయైన మరియ ఆశ్చర్య రీతిగా దేవుని కృపనొందినదై, దేవుని అద్వితీయ కుమారుని తన గర్భమందు ధరించినది. ఆమె దేవాది దేవునికి తల్లి కాబోవుచు, తన బంధవురాలలైన ఎలీసబెతుకు ఉపచారము చేయుటకు ఆనందముగా తనను తాను తగ్గించుకొని వెళ్ళినది. అప్పుడు సర్వమానవాళికి రక్షకుడు ఆమె గర్భ మందుండినందున ఎలీసబెతు గర్భములోని శిశువు గంతులు వేసెనని, అదే ఆనందం, సంతోషం తీసుకొని వెళ్ళుటకు సిస్టర్స్ పిలుబడినారని, రక్షకుని ప్రేమ సర్వమానవాళికి తెలుపుచు, దేవుడు తనను తాను తగ్గించుకొని మన మధ్య పుట్టిన విధానాన్ని తెలుపుట ఎంత మంచి పిలుపు, ఆధిక్యత, సంతోషము యేసుప్రభువు తెలియని వారికి ఆయన ప్రేమను రుచి చూపించి, ఆయనను ఘనపరచి, ఆరాధించునట్లు చేయుట ఎంత భాగ్యము. ప్రభువైన యేసు విధేయతను చూస్తే శిలువపై మరణము పొందునంతటి విధేయత ఆయన చూపిన విధానము సిస్టర్స్ మరువకూడదని బోధించేవారు. యేసుప్రభువుకు దగ్గరగుటకు ప్రార్ధన ద్వారా మరియు దేవుడిచ్చు కృపను అంగీకరించి వినయ విధేయతలను ప్రదర్శించుటలోనే సాధ్యమని చెప్పేవారు. ఎంతమంచి అనుభవము పంచుకోవడము గదా.

1955వ సం॥లో లోయర్ సర్క్యులర్ రోడ్డులో మదర్ హౌస్ సమీపంలో ఒక పెద్ద రెండంతస్తుల భవనం అద్దెకు ఉన్నదని చెప్పినప్పుడు మదర్ తెరీసా వెళ్ళి చూశారు. ఇంత గొప్ప భవనంలో ఎన్నో గొప్ప కార్యాలను చేయడానికి వీలున్నది. చంటిబిడ్డలు, చిన్నపిల్లల కొరకు "నిర్మల శిశు భవన్" నెలకొల్పడానికి చాలా అనువుగా ఉంటుంది. ఇంకను పేదవారికి చేయనైయున్న కార్యక్రమాలకు కూడా

ఉపయోగపడుతుంది. వెంటనే బెంగాల్ ముఖ్యమంత్రిగారిని కలవడానికి రైటర్ బంగళాకు వెళ్ళారు. డా॥బి.సి. రాయ్ గారిని కలవడానికి నేరుగా అనుమతించారు. ఆయన తన పని ప్రక్కనపెట్టి టీ తీసుకుంటారా మదర్ అని అడిగాడు. మా సంస్థ నియమావళి ప్రకారం మదర్ హౌస్ బయట ఏ విధమైన ఆహార పానీయాలు తీసుకోము. ఎందుకంటే ఎంతోమంది నిరుపేదలను దర్శించినపుడు వారి దగ్గర ఏమీ లేకున్నా మాకు పెట్టాలని కష్టపడితే మా మనసు బాధగా ఉంటుంది. వారి దగ్గర అంగీకరించకుండా ఉన్నవారి దగ్గర తీసుకుంటే వ్యత్యాసపరచిన వారిమవుతాము. అందుకే మా నియమావళిలో ఈ అంశాన్ని చేర్చాము. గవర్నమెంటు నుండి కొంత ఆహారపదార్థాలు, మందులు సహాయం చేస్తే అవసరమైన వారికి ఉపయోగిస్తామని మదర్ అభ్యర్థించారు. వాటి విషయమై తప్పక ఆలోచించి చేస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. అప్పుడు మదర్ తను వచ్చిన ముఖ్య మైన పని చంటిబిడ్డల విషయమై ప్రస్తావించారు. డా॥బి.సి. రాయ్ చాలాశ్రద్ధతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ బిడ్డలు ఎలా ఉన్నారు? మెడికల్‌గా వారికి ఏ విధమైన చికిత్స చేస్తారు? ఎందరు బ్రతికారు? ఎక్కడ నుండి వారిని తీసుకుంటారు? వారి తల్లులు ఎవరు? ఏ బస్తీలలో సమస్య తీవ్రంగా ఉంది? మదర్‌తెరీసా ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రి గారికి వివరించి, మేము ఎక్కువ విషయాలలో పట్టించు కుంటు ఎక్కువ చేస్తున్నామని మీరు అనుకుంటున్నారా అని అడిగారు. అలాగేమీ కాదు మదర్, ఇంకా ఎక్కువగా, గొప్పగా చేయండి. ఇలాంటి గొప్ప పనులకు డబ్బు లేకుండా కుంటుపడకూడదని అన్నారు. ఆమెకున్న విశ్వాసమే డా॥ రాయ్‌గారికి ఉన్నట్లు మదర్ అనుకున్నారు. నెలకు అయిదు వేల రూపాయలకు ఆ భవనాన్ని అద్దెకు తీసుకునేందుకు గవర్నమెంటు వారు మంజూరు చేశారు. ఆమె ఆలోచించి ప్రతి పనికి డబ్బు ఎక్కువగా రావడం మొదలైంది. అవసరా లకు మించి డబ్బు విరాళంగా వస్తుంది. ఆ భవనంలో అనాథ బిడ్డలను ఉంచి, అక్కడ నుండే మందులు, ఆహారము పేదలకు పంచడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. ఉదయాన్నే పేదవారు నిర్మల్ శిశుభవన్ ముందు నిలబడి మందుల కొరకు, ఆహారం కొరకు ఎదురు చూస్తుండే వారు.

నెలలు తక్కువ పిల్లలు, గర్భస్రావం విఫలమై బయట పడ్డ పిల్లలు, మాదకద్రవ్యాల ప్రభావంతో గర్భస్థ పిండాలు దెబ్బతిని పుట్టిన పిల్లలు చాలామంది బతికి బట్టకట్టలేరు. ఎన్నోసార్లు అలా మృత్యుముఖంలో ఉన్న పిల్లల్ని సిస్టర్స్ దగ్గరకు తీసుకువచ్చేవారు. ఎలాగు ఒక గంటలో కన్ను మూయబోయే పిల్లలపట్ల, అంత సమయమూ, ధనమూ వ్యయం చేయడంవల్ల తమ సంస్థకేమైనా ప్రయోజనముందా అని చాలాసార్లు మదర్‌ను అడిగేవారు. వాళ్ళ శ్రమను మరింత ఉపయోగకరమైన వాటిల్లో పెట్టొచ్చు కదా అన్నప్పుడు మదర్ తెరీసా కోపంతో 'పిల్లలు క్షణాల్లో చనిపోతున్నాగాని, ఎవరూ పట్టించుకోకుండా నిరాదరణకు గురై చనిపోకూడదు. పసి పిల్లలు కూడా మానవ ఆదరాన్ని అర్థం చేసుకుంటారు. అందుకనే చనిపోతూ కలకత్తాలో ప్రతి బిడ్డనీ మదర్ తెరీసా ఆదరిస్తారని అందరికీ తెలుసు. ఎవరికైనా బిడ్డలు అక్కర్లే కుంటే మదర్ తెరీసా దగ్గరకు పంపమని వాళ్ళను చనిపో నివ్వకూడదని చెప్పేవారు. మిషనరీస్ ఆఫ్ ఛారిటీ ఏ పిల్లల నైనా ఆదరిస్తారు. మదర్ తెరీసా దృష్టిలో ప్రతి శిశువూ విలువైందే. ప్రతి శిశువూ దేవుని సృష్టే.

శిశుభవన్‌లో చేరిన బిడ్డలవి ఎన్నో విషాదగాథలు. బాపి అనే పిల్లవాని విషాదగాథ గురించి తెలుసుకుందాం. ఆ బిడ్డ ఎన్నో సమస్యలతో పుట్టాడు. భార్యాభర్తలిద్దరూ ఆ బిడ్డను అనేక ఆస్పత్రులలో చూపించారు. ఆ తరువాత భర్త చనిపోవడంతో తల్లీ, పిల్లవాడు దిక్కులేని వారయ్యారు. డాక్టర్లు ఆ పిల్లవాడు బాగుపడడని చెప్పేవారు. కన్నతల్లి పిల్లవాడిని వదులుకోలేదు. అలాగని పనికి వెళ్ళేప్పుడు వెంట తీసుకెళ్ళ లేదు. ఆ పిల్లవాడికి వెన్నుపూస లోపం వలన ఏ మాత్రం కదలలేడు. చెవుడు, మూగ, కళ్ళు పెద్దగా ఉంటాయి. మనసులో వున్న దాని కళ్ళతోనే తెలియజేస్తాడు. సంతోషంగా ఉన్నప్పుడు కళ్ళు మిలమిల మెరుస్తాయి. విచారంగా వుంటే ముఖం ఎర్రబడు తుంది. చెక్కిళ్ళ మీద కన్నీళ్ళు కారతాయి. ఏదన్నా అడిగితే నోరు బాగా తెరిచి, అబ్బా అంటున్నట్టు నిట్టూరుస్తాడు. ఈ పిల్లవాడిని మదర్ తెరీసా ఆదరించి శిశుభవన్‌లో చేర్చుకున్నారు. ఆ తల్లి బాధ తీరింది. చల్లని హస్తాల్లో ఆ బిడ్డ ఉంచబడిందని తృప్తిగా వెళ్ళిపోయింది.

**(సశేషం)**

# తల్లిదండ్రులారా!

దేవునియందు భయభక్తులు కలిగిన తల్లిదండ్రులకు బిడ్డలను సరైన మార్గంలో పెంచే జ్ఞానమును దేవుడే దయ చేస్తాడు. మీరు చేయాల్సిందల్లా సాధ్యమైనంత ఎక్కువ సమయం దేవుని గురించి చెప్తుండటమే. బైబిల్లోని సంఘట నలను దృష్టాంతాలుగా చెప్పండి. దేవునికి లోబడి దేవుడు చెప్పినట్లు చేస్తే యోసేపులా, దావీదులా, మోషేలా దేవుడు గొప్పగా ఉంచుతాడు అని చెప్తుంటే పిల్లలు ఆలోచిస్తారు. పిల్లలతో కలిసి మోకరించి ప్రార్థిస్తే, వారికి ప్రార్థించటం అలవాటవుతుంది. 'కూర్చుండునప్పుడు, నడుచునప్పుడు, పండుకొనునప్పుడు, లేచునప్పుడు' పిల్లలతో దేవుని గురించి మాట్లాడ మని దేవుడు చెప్పినప్పటికీ, టి.వి.చూడకుండా, సెల్‌ఫోన్ వాడకుండా కేవలం బిడ్డల కోసమే సమయం కేటాయించడం నేటితరం తల్లిదండ్రులకు కష్టమే. రోజుకి కనీసం ఒక గంట బిడ్డలతో దేవుని విషయాలు మాట్లాడితే చాలా ఫలితం ఉంటుంది. వారు పెద్దవారైనప్పుడు ఆ ఫలితం మీకు స్పష్టంగా కనిపిస్తుంది. మీ కన్నబిడ్డల కోసం ఆ మాత్రం సమయం కేటాయించలేరా? బిడ్డలకు తండ్రికన్నా తల్లితో ఎక్కువ సాంగత్యం ఉంటుంది కనుక, తల్లి ఎక్కువ బాధ్యత తీసుకోవాలి. *"స్వస్థబుద్ధికలిగి, విశ్వాస ప్రేమ పరిశు ద్ధతలయందు నిలుకడగా ఉండిన యెడల శిశుప్రసూతి ద్వారా ఆమె రక్షింపబడును" (1తిమోతి 2:15)* బిడ్డలను దేవునియందు భయ భక్తులతో పెంచడం వలన స్త్రీ రక్షింప బడుతుంది అని పౌలు చెప్పాడు. యేసుప్రభువు కూడా **"మీ పిల్లల కోసం ఏడ్వండి"** అని స్త్రీలతోనే చెప్పాడు. నవ మాసాలు మోసి, కని, పెంచిన ప్రేమ తల్లికే బాగా తెలు స్తుంది కాబట్టి, బిడ్డల భవిష్యత్‌పట్ల తల్లి భారము కలిగి దేవుని దగ్గర ప్రార్థించాలి. బిడ్డలకు ఊహ తెలిసినప్పటి నుండే **'దేవుడు'** అనే భావన వారి హృదయంలోకి చొప్పిం చండి. పిల్లలకు మాటలు వచ్చేటప్పుడు **'దేవుడు'**అని వారితో పలికించండి. పిల్లల ఏడుపు మానిపించడానికి 'బూచాడిని, దయ్యాన్ని' పరిచయం చేస్తారు కానీ, దేవుడిని పరిచయం చెయ్యరు. మీకు టి.వి.లో సీరియల్స్, సినిమాలు, సెల్ ఫోన్‌లో యూట్యూబ్ చూసే **'పిచ్చి'** ఉన్నా సరే, బిడ్డల ముందు వాటి జోలికి వెళ్ళకుండా జాగ్రత్తపడండి. చాలా మంది తల్లిదండ్రులు టి.వి.లో కార్టూన్ నెట్ వర్క్ చూడమని పిల్లలను పురమాయిస్తుంటారు. అలానే వారు టి.వి.కి అల వాటు పడతారు. ఇలాంటి చిన్న విషయాలు పట్టించుకో కపోవడంవల్ల బిడ్డలకు అవి వ్యసనంగా మారిపోతాయి. మీ బిడ్డలను మీరు **'నిజంగా ప్రేమించి'** వారిని దేవునిలో పెంచాలని నిర్ణయం తీసుకుంటే, 1) వారికి డబ్బు అలవాటు చేయకూడదు, 2) స్నేహితుల విషయంలో జాగ్రత్త తీసుకోండి, 3) టి.వి., సెల్‌ఫోన్‌కి దూరంగా ఉంచాలి, 4) కుటుంబ ప్రార్థన చేసు కోవాలి, 5) పిల్లల ముందు మీ ప్రవర్తన మాదిరికరంగా ఉండాలి. పిల్లలకు కనీసం 15 సం॥లు వచ్చే వరకు ఈ జాగ్రత్తలు పాటించగలిగితే, ఆ జీవన విధానానికి వారు అలవాటు పడతారు. పిల్లలను దేవునిలో పెంచడానికి మీరు నిర్ణయం తీసుకుంటే సాతాను మిమ్మల్ని, మీ బిడ్డలను ముట్టకుండా దేవుడు మీ కుటుంబా నికి **'కంచె'** వేస్తాడు. మీ కుటుంబంలో సంతోష సమాధా నాలు ఉంటాయి. *"నా కుటుంబము నిత్యము నీ సన్నిధిని ఉండునట్లుగా దానిని ఆశీర్వదించుము" (2సమూ. 7:29)* అన్న వాక్యప్రకారం మీ కుటుంబం నిత్యము దేవుని సన్నిధిలో ఉండేలా జీవించండి. **ఇది దేవుని చిత్తమైయున్నది.** మీ బిడ్డలను దేవునియందు భయభక్తులతో పెంచుటకు దేవుడు మీకు జ్ఞానము అనుగ్రహించును గాక!

సృష్టి ప్రారంభంలో బాల్యము లేదు. ఆదాము హవ్వలను దేవుడు యౌవనులుగా సృజించాడు. వారు దేవుని ఆజ్ఞకు విరుద్ధంగా మంచిచెడ్డల తెలివినిచ్చు చెట్టు ఫలము తిని పాపము చేసిన తర్వాత దేవుడు వారిని ఏదెను తోట నుండి బయటకు పంపి వేశాడు. తర్వాత వారికి పుట్టిన బిడ్డలైన

కయీను, హేబెలులలో కయీను చెడ్డవాడుగా, హేబెలు మంచివాడుగా పెరిగారు. బిడ్డలలో ఏ ఒక్క బిడ్డ చెడి పోయినా దానికి తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సిందే. ముఖ్యంగా క్రైస్తవ కుటుంబాలలోని బిడ్డలు చెడిపోతే ఆ తల్లిదండ్రులను దేవుడు మరి కఠినంగా శిక్షిస్తాడు. ఎందు కంటే, యాకోబు 1:3లో వ్రాయబడిన ప్రకారము *"నా సహోదరులారా, బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదుమని తెలిసికొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి"* (యాకోబు 3:1) అని చెప్పబడింది. తల్లి దండ్రులనేవారు పిల్లలకు ప్రథమ గురువులు. బోధకులకైనా బోధకులుగా ఉండాలా? వద్దా? అనే ఎంపిక ఉంటుంది. కానీ తల్లిదండ్రులకు అలాంటి ఎంపిక లేదు. ఎందుకంటే, బిడ్డలు పుట్టిన తర్వాతే వారు తల్లిదండ్రులు అవుతారు. కాబట్టి మేము తల్లిదండ్రులుగా ఉండము అనటానికి లేదు. దేవుడు బహుమానముగా ఇచ్చిన మీ బిడ్డలను దేవునికి సమర్పించుకొని దేవుని పని చేయించాలి అన్నంత పెద్ద మనసు లేకపోయినా పరవాలేదు కానీ, క్రైస్తవుల పిల్లలు ఇలా ఉంటారు అని అన్యజనులు చెప్పుకొనేలా మాదిరిగా పెంచితే అది మీకు గౌరవము తెచ్చిపెడుతుంది. మీ శత్రువులకు సైతం మీ పట్ల గౌరవం పెరుగుతుంది. బిడ్డలను దేవునియందు భయభక్తులతో పెంచకపోతే అది తల్లిదండ్రు లకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుంది. మీరు కష్టపడి సంపాదిం చిన డబ్బును మీ పిల్లలు దుర్వినియోగం చేస్తారు. తప్పి పోయిన కుమారుడు ఎలాగైతే తనకు రావలసిన ఆస్తిని తీసుకెళ్ళి దుర్వినియోగం చేశాడో, దేవునియందు భయ భక్తులతో పెంచబడని పిల్లలు అలాగే తయారవుతారు. అలాంటి పిల్లల విషయమై జీవితాంతం కుమిలి కుమిలి ఏడ్చే తల్లిదండ్రులు అది వారి స్వయంకృతాపరాధమని అర్థం చేసుకోవాలి. పిల్లలను దేవునిలో పెంచడం వలన మీరే కాదు మీ బంధువులు, స్నేహితులు కూడా మీ బిడ్డలనుబట్టి సంతోషి స్తారు. మీరు ఎంత చిన్నవయస్సు నుండి బిడ్డలపట్ల శ్రద్ధ వహిస్తారో అంతగా బిడ్డలను శిక్షించాల్సిన అవసరం రాదు. చిన్నప్పుడు బాగా గారాభం చేసి, వాళ్ళు మాట వినని స్థితికి వచ్చిన తరువాత అప్పుడు వారికి క్రమశిక్షణలో పెట్టాలంటే బెత్తము వాడాల్సిన పరిస్థితి వస్తుంది. ఏదెను తోటలో ఆదాము హవ్వలు 'మంచిచెడ్డల తెలివినిచ్చు' చెట్టు ఫలము తిన్నందు వలన పుట్టుకతోనే ప్రతిఒక్కరిలో మంచిచెడులు ఉంటాయి. పిల్లలు పెరిగి పెద్దయ్యే క్రమంలో మంచిచెడ్డలలో మన చుట్టూ ఏది ఎక్కువగా ఉంటుందో అదే పిల్లలపై ఎక్కువగా ప్రభావం చూపిస్తుంది. *"బాలుని హృదయములో మూఢత్వము స్వాభావికముగా పుట్టును శిక్షాదండము దానిని వానిలో నుండి తోలివేయును."* (సామెతలు 22:15). స్వాభావికంగా పుట్టే మూఢత్వం పెరిగి పెద్దది కాకముందే బిడ్డలకు మంచి నేర్పిస్తూ దేవునిలో పెంచాలి. లేదంటే ఆ మూఢత్వం బిడ్డల జీవితాలను నాశనం చేస్తుంది. బిడ్డల జీవితం నాశనమైతే తల్లిదండ్రులు దేవునికి లెక్క అప్పచెప్ప టంతో పాటు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. మీ బిడ్డలపట్ల శ్రద్ధ వహించి దేవునిలో పెంచండి. **(సశేషం)**


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లో పీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి...**

**www.onlinetelugubible.net**

# మేము భయపడము

ప్రియమైన హన్నాకృప ప్రేక్షకులకు నా శుభములు.

"దేవుడు మనకు శక్తియు, ప్రేమయు, ఇంద్రియ నిగ్రహ మునుగల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనముగల ఆత్మ నియ్యలేదు" (2 తిమోతి 1:7). భయము ఎరుగని మనిషి భూమి మీద ఎవ్వరూ ఉండరు కదా. చిన్నవారి నుండి పెద్దవారి వరకు ఎవ్వరినీ భయం వదిలిపెట్టదు. భయం తరచుగా మన జీవితంలోకి ప్రవేశించి మనం ఏమి చేయ లేము, విజయం సాధించలేము లేదా విఫలమవుతాము అని అనేక అనుమానాలు మనకి నిరంతరం రేకెత్తిస్తుంది. కానీ వీటన్నిటిలో దేవుడు మనకు పిరికితనముగల ఆత్మను ఇవ్వలేదని నిశ్చయతను ఇస్తున్నాడు. భయానికి బదులుగా ఆయన మనకు శక్తియు, ప్రేమయు మరియు ఇంద్రియ నిగ్రహముగల ఆత్మను ఇచ్చాడు. ఈ సత్యం శక్తినివ్వడమే కాక ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనేందుకు మనకు లేని దైవిక సామర్థ్యాలను గుర్తు చేస్తుంది. తండ్రి తనకు ఇచ్చిన అధికారం మరియు ఈ శక్తితో పని చేయటం ద్వారా యేసు ప్రభువు మాదిరికరమైన జీవితం జీవించి చూపించాడు. ఇదే ఆత్మ మనకు అందుబాటులో ఉంది. ఈ శక్తి ద్వారా మనము అన్ని విషయాల్లో ఆత్మవిశ్వాసం మరియు ఉద్దేశంతో జీవితంలో రాణించగలము.

ఇంటర్వ్యూ యొక్క దృష్టాంతాన్ని పరిగణించండి. మీరు శ్రద్ధగా అన్నీ సిద్ధం చేసుకోవచ్చు, మీ రెజ్యూమ్‌ని రూపొం దించవచ్చు, మీ నైపుణ్యాలను మెరుగు పరచుకోవచ్చు మరియు మిమ్మల్ని మీరు బాగా ప్రదర్శించవచ్చు. కానీ మీరు ఆ గదిలోకి వెళ్ళినప్పుడు, ఇలాంటి అర్హతలున్న ఇతరులు అనేకులు ఉంటారు. ఇలాంటి సమయంలో మిమ్మల్ని ఏది వేరు చేస్తుందంటే పరిశుద్ధాత్మ యొక్క అభిషేకం. ఈ ప్రత్యక్షత అనేక ద్వారాలను తెరుస్తుంది, ఊహించని అవకాశాలను సృష్టిస్తుంది. మరియు విజయానికి దారితీసే అనుకూలతను తెస్తుంది. ప్రతి పరిస్థితిలో దేవుడు మీకు శక్తి, ప్రేమ మరియు ఇంద్రియ నిగ్రహముగల ఆత్మను అనుగ్రహించాడని గుర్తుంచుకోండి. సవాళ్లను ఏదుర్కొన్నప్పుడు. విశ్వాసం స్పష్టత మరియు బలం కోసం పరిశుద్ధాత్మ సహాయం తీసుకోండి. ఆయన సహాయంతో మీరు ధైర్యంగా ఎలాంటి పరిస్థితినైనా అధిగమించవచ్చు. "చిన్నపిల్లలారా, మీరు దేవుని సంబంధులు; మీతో ఉన్నవాడు లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు గనుక మీరు వారిని జయించి యున్నారు" (1యోహాను 4:4). దేవుడు మీలో ఉన్నాడని గ్రహించిన ప్పుడు భయం పోయి ధైర్యం పెరుగుతుంది దేవుని ఆత్మ మీలో నివసిస్తుందన్న సత్యాన్ని పరిశీలించండి. విశ్వాసులుగా మనం ఎప్పుడూ ఒంటరిగా లేము. ఆయన ఉనికి మీ జీవితంలోని ప్రతి అంశాన్ని మారుస్తుందని తెలుసుకొని, పరిశుద్ధాత్మని గురించి మరింత అవగాహనతో జీవించండి. పరిశుద్ధాత్మతో మన సంబంధాన్ని ఎంతగా పెంపొందించు కుంటామో, అంత ఎక్కువగా ఆయనతో అన్యోన్య సహవాసం కలిగి ఉంటాం. దేవుని ఆత్మచేత ఎందరు నడిపించబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు. "ఏలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదు గాని దత్తపుత్రాత్మను పొందితిరి. ఆ ఆత్మ కలిగినవారమై మనము అబ్బా, తండ్రి అని మొఱ్ఱపెట్టుచున్నాము". (రోమా 8:15). ఇలాంటి ఆత్మను పొందిన మనం భయపడడం ఎందుకు? దేవున్ని కలిగిన వారు కదలక విశ్వాసంతో నిలకడగా ఉంటారు. ఎందుకంటే "దేవుడు మనకు ఆశ్రయ మును దుర్గమునై యున్నాడు ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు. కావున భూమి మార్పునొంది నను నడిసముద్రములలో పర్వతములు మునిగినను వాటి జలములు ఘోషించుచు నురుగు కట్టినను ఆ పొంగునకు పర్వతములు కదలినను మనము భయపడము" (కీర్తనలు 46:1-3). మేము భయపడము అని కీర్తనాకారుడు ధైర్యంగా ప్రకటించాడు. ఇది నీవు నమ్ముము. కాబట్టి మీ జీవితాంత వరకు భయానికి స్థానం లేదు. పరిశుద్ధాత్మ యొక్క మార్గదర్శక త్వాన్ని స్వీకరించండి. ఆయన సహాయంతో, మీరు సవాళ్లను అధిగమించవచ్చు. శక్తి, ప్రేమ మరియు ఇంద్రియ నిగ్ర హముగల ఆత్మీయ దైవిక కృపతో నడవగలరని తెలుసుకోండి. దేవుడు ఇట్టి మనస్సు మనకందరికి అనుగ్రహించును గాక! ఆమేన్.

–ఇట్లు, **డా॥ సుష్మ ప్రశాంత్, నెల్లూరు**

# నా కుటుంబము



**భార్య, భర్త, పిల్లలు కలిసి ఒకే చోట ఉంటే దానిని కుటుంబము అంటారు. పిల్లలు ఉన్నా లేకపోయినా భార్యా భర్తలు కలిసి జీవిస్తున్నా కుటుంబమనే అంటారు. కుటుంబ వ్యవస్థ అనేది దేవుని ప్రణాళికలో భాగమే. కుటుంబ వ్యవస్థలో స్త్రీ ప్రధాన భూమిక పోషిస్తుంది.**

---

జాగ్రత్త! మనము షెకెము దగ్గర ఏమైనా కొన్నామా? అది మన ఇంటికి తెచ్చామా? మన కుమారులు, కుమార్తెలు వాటిని అనుభవించారా? అదే వారి జీవనమును నశింప జేయును. షెకెములో నివశించిన యాకోబు సంతానంలో యోసేపు కూడా పాడైపోయాడు. అతను గర్వించాడు. అన్నల మీద అతిశయించాడు. దీనా చెరచబడింది. అది ఇశ్రాయేలీ యుల దృష్టిలో మాత్రమే దుష్కార్యము. షెకెము దృష్టిలో కాని ఆ పట్టణస్తుల దృష్టిలో కాని చెరచబడటం కాదు. అది వాళ్ళ ఆచారం! ఇష్టమైన అమ్మాయిని బలవంతంగా అనుభవించ వచ్చు. తరువాత పెండ్లి చేసుకోవచ్చు. షెకెము వాసులతో సాంగత్యం చేసినప్పుడు ఆ పట్టణం వలన వచ్చే అవమానం భరించవలసిందే! హామోరు కుమారుడు షెకెము దీనా యందు ప్రీతిగలవాడు. యాకోబు కొంత వరకు అదృష్ట వంతుడే, దీనా చెరచబడిన తరువాత వదిలి వేయబడితే యాకోబు కుమారులేమి చెయ్యగలరు? దావీదు కుమార్తె చెరచబడిన తరువాత ఆమెను ద్వేషించి సేవకులలో ఒకని పిలిచి దీనిని నా యొద్ద నుండి వెళ్ళగొట్టి తలుపు గడివేయు మని చెప్పెను. షెకెము తండ్రితో యాకోబు కుమారులు ఒప్పందం చేసుకొనినప్పుడు యాకోబు మౌనియైయున్నాడు. ఎందుకు? యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట బహుధైర్యము పుట్టించును, అట్టివారి పిల్లలకు ఆశ్రయ స్థానము కలదు. తనకు కలిగిన ఆధ్యాత్మిక దౌర్భల్యం నుండి బయట పడలేక, బిడ్డల మీద అదుపు తప్పిన తరువాత మనస్థితి ఎట్లున్నది? పిల్లల వయస్సుతోపాటు తగిన బట్టలు, డబ్బు, హోదాను అన్యాయ పద్ధతుల ద్వారా సంపాదించి వారిమీద అదుపు పోగొట్టు కుంటున్నామా?


షిమ్యోను, లేవి చేసిన వధ బహు దుర్మార్గమైనది. అబ్రాహాము మనుమలు ఇటువంటి వధ చేశారంటే మీకు ఎలా ఉంది? ఆ ఊరి వాళ్ళతప్పు ఏమిటి? షిమ్యోను, లేవీలు ఆ పట్టణంలో ప్రతి పురుషుని చంపి తమ సహోదరిని తీసుకొస్తే మిగిలిన సహోదరులు వెళ్ళి ఆ ఊరిని దోచుకోని, వారి గొర్రెలు, పశువులు, గాడిదలు, పని పిల్లల్నందరిని వారి స్త్రీలను చెరపట్టి ఇళ్ళలోనున్నదంతయు దోచుకొనిరి.

ఇంత జరిగినా అన్యాయంగా చంపబడిన ఆ ప్రజల కొరకు యాకోబు ఏడువలేదు. పైగా తనకు రాబోయే ఆపద గురించి భయపడ్డాడు. విశ్వాసి ఆధ్యాత్మిక జీవితంలో నుండి పతనమవటం ప్రారంభమైనప్పుడు అతను ఎంత లోతుగా పడిపోయింది తనకు తెలియదు. తనకు జరిగే చిన్నచిన్న చిక్కులు, బాధలు ఎన్ని! అవన్నీ దేవుడు దయలేకుండా తనకు కలుగజేస్తున్నాడు అనుకుంటాడు. అయితే దయామ యుడైన ప్రభువు యాకోబును ప్రేమించాడు. నన్ను ప్రేమించాడు, నిన్ను ప్రేమించాడు. మనమింకను పాపులమై యుండగానే ప్రేమించాడు. పది సంవత్సరాల తరువాత యాకోబు మరలా కష్టాలలో పడ్డాడు. ఇది గుంపు కష్టం. ఇంతకుముందు వ్యక్తిగతమైనది, ఈసారి తన యింటిలోని వారు, తన చెప్పుచేతల్లో ఉండవలసిన బిడ్డల వలన వచ్చిన కష్టం. యాకోబు దేవుని దగ్గరకు వెళ్ళాడో లేదో గ్రంథంలో వ్రాయలేదు. కాని దేవుడే యాకోబును పిలిచాడు. మనం ఆయనను ఎరుగకముందే ఆయన మనలను ఎరిగియు న్నాడు. తప్పిపోయిన కుమారుడు తండ్రి యొద్దకు తిరిగి వెళ్ళినప్పుడు తండ్రి అతని కొరకు కనికరపడి పరుగెత్తి వాని మెడమీద పడి అతన్ని ముద్దుపెట్టు కొనెను. కుమారుని సంజాయిషి అడుగలేదు. అతని తప్పిద ములు ఎత్తి చూపలేదు. యాకోబును కూడా సంజాయిషీ అడుగలేదు. ఈరోజు దేవుని వైపు తిరిగిన ఏ మానవుని అయినా సరే అతని గత చరిత్రను దేవుడు అడుగడు. **(సశేషం)**

# ఈ నెల ప్రశ్న - జూన్-2026

**ప్రవక్తయైన మీకాయా తండ్రి పేరు ఏమిటి?**

**(2దినవృత్తాంతములు)**




మీ జవాబు (రెఫరెన్సుతో సహా) ఈ నెల 15వ తేదీలోపు 9440217726 నంబరుకి వాట్సాప్ ద్వారా మాత్రమే పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో **'లక్కీడిప్'** ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ. 250/-లు విలువ చేసే **'అపొస్తలుడు'** అనే పుస్తకం బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం కేవలం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు (చందాదారుల పట్టికలో పేరు ఉన్నవారు) ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 15వ తేది లోపు చందా చెల్లించేవారు కూడా పాల్గొనవచ్చును. ఈ క్రింది బాక్సులో జవాబు, మీ పేరు, బుక్ సీరియల్ నంబరు వేసి ఫోటో తీసి వాట్సాప్ ద్వారా పంపించాలి. పేరు, సీరియల్ నంబరు లేకపోతే వారి పేరు లక్కీడిప్‌లో చేర్చబడదు.

జవాబు.........................................................

పేరు.............................................................

గ్రామము................బుక్ సీరియల్ నంబరు...........

**మే-2026 ప్రశ్న జవాబు :**

**లహ్మీ (1దినవృత్తాంతములు 20:5)**

(జవాబు మరియు రెఫరెన్సు తప్పని సరిగా వ్రాయాలి)

**జవాబులు పంపినవారు :**

1. టి. క్రిస్టియానమ్మ- నందికొట్కూరు
2. వై.సంధ్యారాణి-ఒంగోలు
3. బి. నెహెమ్యా-చిన్నగంజాం
4. బి. సరోజిని-గుంతకల్లు
5. మేరిపవిత్ర-మంచిర్యాల

## చందాదారుల వివరములు

| | | |
|---|---|---|
| **డా॥ సిహెచ్‌కె. సుష్మప్రశాంత్, నెల్లూరు** | **(23-05-26)** | **15000** |
| **పి.వి.కెరోలిన్, గుంటూరు** | **(12-12-25)** | **10000** |
| ఈ.సి.సుగుణమ్మ, పులివెందుల | (26-12-25) | 5000 |
| యు. అనిత, సిరివెళ్ళ | (09-12-25) | 5000 |
| డా॥ బి. ప్రజ్వలిత్ రూబేన్, హన్మకొండ | (12-10-24) | 5000 |
| రెవ.డా॥ వి. విజయకుమార్, బొబ్బిలి | (15-01-24) | 5000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (21-06-24) | 5000 |
| మేరిసలోమి, సిరివెళ్ళ, కర్నూలుజిల్లా | (29-11-22) | 5000 |
| డా॥ క్రిస్టియన్ సిరప్ప, అనంతపూర్ | (23-01-26) | 3000 |
| బి. ప్రభువరకుమార్, రామన్నపేట | (24-06-25) | 3000 |
| కె. రజిని, నరసరావుపేట | (15-06-25) | 3000 |
| బి. రవికుమార్, హైదరాబాద్ | (26-11-25) | 2000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (22-08-25) | 2000 |
| పి. జయదేవి, గుంటూరు | (03-07-25) | 2000 |
| వై. సంధ్యారాణి, ఒంగోలు | (04-01-25) | 2000 |
| శ్రీమతి రూతు హోసన్న, కావలి | (19-04-26) | 1000 |
| కొడవటికంటి అశోక్‌కుమార్, ఒంగోలు | (09-08-25) | 1000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (27-03-25) | 1000 |
| జి. కమలాకర్, ఒంగోలు | (03-03-25) | 1000 |
| జి.మాణిక్యమ్మ, అనంతపురం | (25-03-24) | 1000 |
| డి. ప్రభావతి, కొడవకల్లు, కృష్ణాజిల్లా | (12-12-25) | 800 |
| వి. కస్తూరిఆగస్టీన్, భీమవరం | (07-05-26) | 600 |
| కె. కమల్, మంచిర్యాల, తెలంగాణ | (14-05-26) | 500 |
| బి. సరోజిని, గుంతకల్లు | (05-05-26) | 500 |
| టి. కళావతిజాకబ్, ఒంగోలు | (14-04-26) | 500 |
| టి. ప్రేమ్‌చంద్రరావు, ఒంగోలు | (14-04-26) | 500 |
| యస్. గోపి, సుడిగాం, విజయనగరం | (11-04-26) | 500 |
| బి. జయరావు, నెల్లూరు | (10-04-26) | 500 |
| జి. జార్జిథామస్, దుగ్గిరాల | (07-04-26) | 500 |
| బి. నెహెమ్యా, చిన్నగంజాం | (07-01-26) | 500 |
| పి. దేవదానం, గుంటూరు | (17-10-25) | 500 |
| యం. విల్సన్ సామ్యేల్, నెల్లూరు | (08-09-25) | 500 |
| డి. శ్యామ్‌సిన్హా, బాపట్ల | (04-09-25) | 500 |
| ఆర్. జయమ్మలాబాను, గుంతకల్లు | (16-07-25) | 500 |
| కె. ప్రకాశరావు, నరసరావుపేట | (14-01-25) | 500 |
| టి. జోయల్‌రాజు, భీమిలి | (11-03-26) | 350 |
| కె. స్వప్నిక, మార్కాపురం | (20-02-26) | 350 |
| జి. హనోక్, తూర్పుగంగవరం | (12-02-26) | 350 |
| జి. మేరిక్యాథరిన్, ఒంగోలు | (11-02-26) | 350 |
| డి. శామ్యూల్ డేవిడ్, దేవరపల్లి | (04-02-26) | 350 |
| డి. నాగేశ్వరరావు, సంతరావూరు | (31-01-26) | 350 |
| కె. ప్రభాకర్, వెంకటగిరి | (06-01-26) | 350 |
| సిహెచ్. దయరాజు, రామానుజపురం | (05-11-25) | 350 |
| కె. మార్టిన్‌మధుచరణ్, పులివెందుల | (18-10-25) | 350 |
| టి. క్రిస్టియానమ్మ, నందికొట్కూరు | (08-09-25) | 350 |
| పి. స్వప్న, పాల్వంచ | (09-08-25) | 350 |
| మారనాత బైబిల్ సెమినరీ, విజయవాడ | (06-08-25) | 350 |
| జి. ఏంజల్ పౌలాస్- ఒంగోలు | (02-08-25) | 350 |
| జి. రవి, వేల్పూరు | (12-07-25) | 350 |

చిన్నపిల్లల పేజి

# నిజమైన ప్రేమ

స్కూల్ నుండి ఉత్సాహంగా వచ్చిన రమ్య అరుస్తున్నట్లుగా తన తల్లిని పిలుస్తూ వంటగదిలోకి వచ్చి మరో వారంలో తమ స్కూల్లో ఫెస్ట్ జరగబోతుందని చెప్పింది. ఫెస్ట్ అంటే అడిగింది తల్లి. ఫెస్ట్ అంటే, పాటల పోటీలు, నృత్యా ప్రదర్శన వ్యాసరచనలు, క్విజ్, సైన్స్ ప్రాజెక్ట్స్, ఫ్యాషన్ షో, ఇంకా అనేక రకాల పోటీలు జరుగుతాయి. అదంతా ఒక పండగ వాతావరణాన్ని కలుగజేస్తుంది. అందుకే దానిని ఫెస్ట్ అంటారు అంది రమ్య తల్లితో. మరి నువ్వు ఏ పోటీలో పాల్గొంటున్నావు అడిగింది తల్లి. డ్యాన్స్ కాంపిటీషన్లో మమ్మీ చెప్పింది రమ్య ఎంతో ఉత్సాహంగా. డ్యాన్స్ కాంపిటీషనా? అన్నది తల్లి కాస్త నీరసంగా. అవేవి పట్టించుకోని రమ్య అవును మమ్మీ, నేను డాన్స్ పోటీలు పాల్గొనాలను కుంటు న్నాను. మంచి మంచి డ్రస్సులు, మేకప్ వేసుకోవచ్చు. పైగా మనం వేసే స్టెప్పులకు అందరూ మెచ్చు కుంటు చప్పట్లు కొడతారు. అలా అందరూ మనలను మెచ్చు కుంటే ఎంత సంతోషంగా ఉంటుందో తెలుసా! పైగా డ్యాన్స్ స్టెప్స్ నేర్పించడానికి ఒక డ్యాన్స్ మాస్టర్ని కూడా స్కూల్ వాళ్ళే ఏర్పాటు చేశారు అని చెప్పసాగింది రమ్య ఉత్సాహం, సంతోషం కలగలిసిన స్వరంతో.

రమ్య ఉత్సాహాన్ని నీరు గారుస్తూ తల్లి చూడు రమ్య నువ్వు డ్యాన్స్ కాంపిటీషన్లో పార్టిసిపేట్ చేయకూడదు. దానికి నేను ఒప్పుకోను అంది. పిడుగులాంటి ఈ మాట విన్న రమ్య ఎందుకని మమ్మీ అడిగింది మెల్లని స్వరంతో. మీరు డ్యాన్స్ వేసేది సినిమా పాటలకే కదా! మనం క్రైస్తవులం, అల్లరితో కూడిన ఆట పాటలలో పాల్గొన వద్దని బైబిల్ చెప్తుంది కదా! కాబట్టి నువ్వు ఆ డ్యాన్స్ పోటీలలో పాల్గొనకూడదు అంది తల్లి. తల్లి సమాధానం విన్న రమ్యకు ఎక్కడలేని ఏడుపు వచ్చింది. మమ్మి మన చర్చికి వచ్చే నిమ్మి, షారోన్ వాళ్ళు కూడా డ్యాన్స్ పోటీలో పాల్గొంటు న్నారు. మమ్మీ ప్లీజ్ అని బ్రతిమాలింది రమ్య. తల్లి ససేమిరా అనడంతో కోపంగా తన గదిలోకి వెళ్ళింది రమ్య.

తల్లి అంత కఠినంగా ప్రవర్తించడం రమ్యకు అస్సలు నచ్చలేదు. అయినా అందరూ డ్యాన్స్ కాంపిటిషన్లో పార్టిసిపేట్ చేస్తుంటే, వాళ్ళ తల్లిదండ్రులు అనుమతివ్వగా తనకు మాత్రమే ఈ కట్టడి ఏంటి? మమ్మీ ఎందుకు ఇలా మాట్లాడుతుంది? నేను సంతోషంగా ఉండటం అమ్మకు ఇష్టం లేదా? అందరూ ఎంతో ఉత్సాహంగా పోటీలలో పాల్గొంటుంటే తను మాత్రం బిక్కముఖం వేసుకొని కూర్చోవాలా? రకరకాల ప్రశ్నలతో, ఆలోచనలతో ఎటు తేల్చుకోలేక ఏడుస్తూ నిద్ర లోకి జారుకుంది రమ్య.

రాత్రి ఆఫీసు నుండి వచ్చిన రమ్య తండ్రి రమ్య కొరకు ఒక మంచి డ్రెస్ తెచ్చారు. ఆమె కళ్ళల్లో ఆనందం చూడాలని, రమ్యా, రమ్యా అని పిలవసాగాడు. కానీ ఎటువంటి స్పందన లేకపోవడంతో ఏంటి? అన్నట్లు భార్య వైపు చూడగా పరిస్థితి మొత్తం చెప్పింది రమ్య తల్లి. కాసేపు మౌనంగా ఉన్న రమ్య తండ్రి చిన్నగా గదిలోకి వెళ్ళి నిద్రలేపి ఆమెకు తెచ్చిన క్రొత్త డ్రస్సు ఇచ్చాడు. చాలా క్యాజువల్గా డ్రెస్ తీసుకుంది. ఆమె ముఖంలో ఎటువంటి సంతోషం లేదు. ఏమైంది తల్లీ అడిగాడు తండ్రి ఏమీ తెలియనట్లు.

రమ్య తన బాధనంత తండ్రితో చెప్పి చూడు డాడీ, నాకు సంతోషాన్ని ఇచ్చే డ్యాన్స్ పోటీలలో పాల్గొనవద్దు అంటుంది మమ్మీ, ఇది న్యాయమేనా? అసలు మమ్మీకి నేను సంతోషంగా ఉండటం ఇష్టం లేదు. అసలు మమ్మీ నన్ను ప్రేమిస్తుందా? అనే అనుమానం కలుగుతుంది. నువ్వైనా మమ్మీతో చెప్పు డాడీ అంది గోముగా. తండ్రి రమ్యను దగ్గరకు తీసుకొని మీ మమ్మీ నిన్ను ప్రేమిస్తుందో లేదో తరువాత సంగతి. నువ్వు మీ మమ్మీని ప్రేమిస్తున్నావా? డూ యు లవ్ యువర్ మామ్? అడిగాడు తండ్రి. అదేంటి డాడీ అలా అడిగావు అయినా ఇప్పుడు నేను మమ్మీని

**(మిగతాది 14వ పేజిలో)**

## బైబిల్ పద వినోదము-17 జవాబులు

### ఎజ్రా, నెహెమ్యా ఎస్తేరు, యోబు


| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | క్రై | నీ | ది | వా | ప | అ | వే | మి | స్వా | జె | రె | షు | అ | స |
| బీ | ర్దై | న | బు | వై | వి | మో | చ | కు | డు | ద | యు | తీ | ద్వి | ర్వ |
| హో | మొ | యో | యె | హో | వా | నీ | హ | క | ల్యా | వే | అ | యు | ఊ | శ |
| యి | మ | ను | ము | లు | బె | బ్బా | రు | జె | ను | శ | యు | జు | కా | క్తు |
| లు | యా | జీ | కె | అ | హో | దే | కా | ష | శ | హో | ఎ | ము | ల | డు |
| భూ | ను | దు | ము | హ | కో | వ | షూ | న్య | స | సై | టి | లీ | వా | ను |
| మి | ల్ద | ని | వ | ష్వే | రె | దూ | దా | ఎ | ని | యో | జా | దా | హూ | లో |
| బి | న | ష్తి | డు | రో | షు | త | ఉం | లీ | హ | లు | యే | ల్తీ | యు | ష |
| ది | అం | త | టి | షు | నీ | లు | ని | ఫ | స | ద | ము | యే | షూ | వ |
| టి | షే | ష్బ | జ్జ | రు | సా | వా | మ్యా | జు | ను | ల | స్వ | న్యా | ము | ద్ర |
| స్త | లో | ఉం | యు | ము | ను | హె | రు | డు | యె | న | ది | న | అం | ము |
| ష | శె | చి | థా | రీ | నె | స్తే | జిం | సృ | ని | మీ | టి | హూ | త | యు |
| హ | రా | కు | ర్థ | పూ | ఎ | వా | జో | ఫ | రు | టి | మా | న | న్ని | లో |
| ర్త | యూ | రు | త | వా | డు | పా | ను | మా | హో | కా | ని | టి | ఎ | సి |
| అ | ద | బా | భ | యు | భ | క్తు | లు | వు | కు | ప్పు | హ | రెం | కె | జ్రా |

**జవాబులు పంపినవారు :**

1. బి. మోనిక ఏంజెలినా–ఒంగోలు, 2. పి. విజయకుమారి –ఒంగోలు, 3. వి.వినోద్‌కుమార్–మండపం, 4. యన్. సుమిత్ర–మంగళగిరి 5. బి. నెహెమ్యా–చిన్నగంజాం, 6. బి.సరోజిని–గుంతకల్లు, 7. సి.హెచ్.దయరాజు–రామానుజపురం, 8. వై. సంధ్యారాణి–ఒంగోలు, 9. కె. యేసురత్నం –ఒంగోలు, 10. రంజిత్‌సింగ్‌రామానుజులు–ఒంగోలు, 11. సి.హెచ్. జయకర్–శ్రీకాళహస్తి, 12. కె. ఉదయ కుమారి–కాకుమాను, 13. కె. మార్టిన్ మధుచరణ్–పులివెందుల. 14. మేరిపవిత్ర–మంచిర్యాల, 15. యేసు దయమ్మ–వలపర్ల, 16. టి. క్రిస్టియానమ్మ– నంది కొట్కూరు.


**సండేస్కూల్/V.B.S. బుక్స్ మరియు గేమ్స్ కొరకు**

**ఫోన్: 9440217726**


# బైబిల్ పద వినోదం - 18

## పెద్ద ప్రవక్తలు

ఈ క్రింది పదాలను ప్రక్కనున్న అక్షరాలలో వెదకండి. పదాలు అడ్డంగా, నిలువుగా, క్రాస్‌గా ఉండవచ్చు, కానీ పదాలు ఒకదాని మీదగా ఇంకొకటి గుర్తించ కూడదు. గుర్తించిన క్రింది పదమును (✓) టిక్ పెట్టండి. మిగిలిన అక్షరాలను ఎడమ నుండి కుడికి, కుడి నుండి ఎడమకు సమకూర్చి వచ్చిన వాక్యమును క్రింద బాక్స్‌లో వ్రాయండి.

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆ | పే | లు | మే | న | హ | రు | పె | ట్టి | సా | ని | ము | మ | క్షా | కీ |
| లో | ప | షూ | రు | చి | శే | యీా | రు | ఫ | లి | రె | ఉ | పి | డు | న్ను |
| చ | అ | న | ఇ | టు | బా | గు | రు | తి | రో | శ్రా | పా | జి | యే | బా |
| న | నా | మూ | డ | తె | కో | వా | వు | దే | లు | నె | జు | గ | వం | రూ |
| క | తో | ర్థ | షె | నై | న | బు | రీ | న్వై | స | యె | కో | ట | చ | కు |
| ర్త | తు | త | ని | బ్నా | య | స | నే | నే | ను | వా | నా | మ | న | హో |
| తు | బ్లా | ది | నీ | వు | షా | మా | తె | బూ | లి | సి | మో | న్ను | కొ | యా |
| ధ | అం | లు | యో | ఉ | ఫా | ధా | అ | జీ | ట్లు | యె | హ | న | ర్మీ | ను |
| కా | హి | జ్కే | వా | గ్ర | ను | న | తి | ర | ఆ | హో | స్థ | యి | ల | ము |
| బ | ల్కీ | హె | షు | త | చ | క | క్ర | ఉం | మో | నా | బు | లో | ల | ను |
| కు | యా | యె | డి | సు | న | ర్త | మ | ని | జు | దా | ధు | కా | ల | దా |
| లె | ల | స్థ | యె | నే | స్య | పు | ము | షె | హ | బు | ర | ను | రే | ర |
| ద్మె | ము | ష | ల | ప | నో | లో | ని | కె | మ | మ | ము | ది | మి | జ |
| బె | యా | కి | నీ | హ | ను | ము | రూ | న | ధ | యా | న | గై | రు | బూ |
| ఎ | యా | రీ | నే | త | చ్చె | బు | ద | ప్ర | వ | చ | న | ము | ను | నె |

పేరు..........................గ్రామము..........................

అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు..........................

**'బైబిలు పద వినోదము-18'** పూర్తి చేసిన తర్వాత పేరు, ఊరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు వ్రాసి ఈ పేజీని ఫోటో తీసి 9440217726 నంబరుకి వాట్సాప్ ద్వారా పంపగలరు లేదా ఈ పేజీని జెరాక్స్ తీసి **15వ తేదీలోగా** మా అడ్రసుకు పంపగలరు. సీరియల్ నంబరు వేయకపోతే వారి పేరు ప్రచురింపబడదు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| శేయారు | యోవాషు | మూర్ఖత | దిబ్లాతు | క్షామము | ఉపాజు |
| పషూరు | వంచన | తెకోవా | కెరూబు | ఉగ్రత | హమోనా |
| హిల్కీయా | యిర్మీయా | ఆమోజు | యెషయా | బారూకు | షాఫాను |
| రేకాబు | నేరీయా | షెమయా | అనాతోతు | యెహెజ్కేలు | సన్వెరీబు |
| అతిక్రమము | ఫరోనెకో | ముదిమి | హనమేలు | బూజీ | షెబ్నా |
| నోపు | సారె | కీడు | యెహోనాదాబు | ఎబెద్మెలెకు | తిరుగుబాటు |
| ప్రవచనము | తహపనేసు | జిగటమన్ను | సమాధానకర్త | నెబూజరదాను | ఆలోచనకర్త |

**పై పదాలను గుర్తించిన తర్వాత మిగిలిన అక్షరాలను సమకూర్చి, వచ్చిన వాక్యమును ఇక్కడ వ్రాయండి.**

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

(యెషయా 45:3)

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _